
Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ


నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com | సంపుటి :1 | సంచిక: 309 | హైదరాబాద్ | గురువారం | 25 -07 - 2024 | పేజీలు: 8 | రూ.3/-






- కేసిఆర్‌తో జంతర్ మంతర్ వద్ద దీక్ష
- తెలంగాణకు బడ్జెట్‌లో అన్యాయంపై పోరాటం
- బిఆర్ఎస్ అధినేత రావాలంటూ రేవంత్ ఆహ్వానం
- రాష్ట్రప్రయోజనాలు ముఖ్యమైతే కలసి
- రావాలని గులాబీ బాస్‌కు ముఖ్యమంత్రి పిలుపు




# ఇచ్చుడో.. సచ్చుడో

# తేల్చుకుందాం... వచ్చేయండి

**తెలంగాణ వీణ/హైదరాబాద్,జూలై24:**
సొల్లు కబుర్లు వద్దు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రంపై కలసి కట్టుగా పోరాడదాం.. జంతర్ మంతర్ వద్ద దీక్షలో కూర్చుని ఇచ్చుడో సచ్చుడో తేల్చేసుకుందాం అంటూ గులాబీ దళపతి కెసిఆర్‌కు సవాలు విసిరారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి .. అసెంబ్లీలో కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి కేటాయింపులపై జరిగిన చర్చలో కేటీఆర్ మాట్లాడుతూతొలుత రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై ఢిల్లీలో పోరాడదామని పిలుపునిచ్చారు. అందరం వెళ్లి ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద దీక్ష చేద్దామన్నారు. ఏకతాటిపైకి వచ్చి పోరాడదామని అన్నారు. కేంద్ర మంత్రులు నిధులు తెస్తారో.. రాజీనామా చేస్తారో తేల్చుకోవాలని తెలిపారు. ఈ మాటలకు సీఎం రేవంత్ రెడ్డి బదులిస్తూ, మెమెప్పుడూ చావు నోట్లో తల పెట్టామని పదే పదే చెప్పలేదన్నారు.. మేం అగ్గిపెట్టే మర్చిపోయి అమాయక విద్యార్థులను బలిగొనలేదంటూ బిఆర్ ఎస్ నేతలపై చలోక్తులు విసిరారు. ప్రతిపక్ష నాయకుడుగా కేసీఆర్ ను రమ్మనండి ముఖ్యమంత్రిగా నేనూ వస్తా.. ఇద్దరం జంతర్ మంతర్ వద్ద ఆమరణ దీక్షకు కూర్చుందాం.. తెలంగాణకు నిధులు తెచ్చుడో.. సచ్చుడో తేల్చుకుందాం.. మీరు తారీఖు డిసైడ్ చేయండి జంతర్ మంతర్ లో దీక్షకు మేం సిద్ధం అంటూ తేల్చి చెప్పారు . రాష్ట్రానికి నిధులు కోసమైనా కేసీఆర్ దీక్షకు ముందుకు రావాలని సీఎం రేవంత్ కోరారు. పాలక పక్ష నేతగా తాను వస్తా అని.. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ రావాలని రేవంత్ అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం దేనికైనా తాను సిద్ధమన్నారు. సచ్చుడో.. తెలంగాణకు నిధులు తెచ్చుకునుడో జరగాలన్నారు.

# సింగరేణిని ప్రైవేటీకరించే ప్రసక్తేలేదు: కేంద్ర మంత్రి కిషణ్ రెడ్డి



**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ,జూలై24:** సింగరేణిని ప్రవేటీకరించే ప్రసక్తే లేదని కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో స్పష్టం చేసింది. ప్రశ్నోత్తరాల సందర్భంగా సింగరేణి ప్రైవేటీకరణపై పెద్దపల్లి ఎంపీ వంశీ ప్రశ్నించారు. ఈ సందర్భంగా మంత్రి కిషణ్ రెడ్డి ఈ మేరకు సమాధానం ఇచ్చారు. దేశంలో ఏ బొగ్గుగనినీ ప్రైవేటుపరం చేసే ఆలోచన తమ ప్రభుత్వానికి లేదని చెప్పారు.ప్రైవేటీకరణ చేయాలంటే 51 శాతం వాటా ఉన్న రాష్ట్ర నిర్ణయమే కీలకని చెప్పారు. సింగరేణి ప్రైవేటీకరణ అంశం రాష్ట్ర ప్రభుత్వ చేతుల్లోనే ఉందని వెల్లడించారు. ఒడిశాతో చర్చించి సింగరేణికి ఒక గనిని కేటాయించామని తెలిపారు. సింగరేణికి కేంద్రం నుంచి పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.




# నేడు స్టేట్ బడ్జెట్..

- ప్రవేశపెట్టనున్న డిప్యూటీ సీఎం భట్టి

**తెలంగాణ వీణ/హైదరాబాద్,జూలై24:**రాష్ట్ర ప్రభుత్వం 2024–25 ఆర్థిక సంవత్సరానికి వార్షిక బడ్జెట్‌ను గురువారం ప్రవేశపెట్టనున్నది. ఉభయ సభల్లో ఒకేసారి సమర్పించేలా షెడ్యూలు రూపొందింది.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అసెంబ్లీలో సమర్పించనుండగా మంత్రి శ్రీధర్‌బాబు శాసనమండలిలో సమర్పించనున్నారు. రెండు సభల్లోనూ మధ్యాహ్నం 12 గంటలకు పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టనున్నది. బడ్జెట్ ప్రసంగం తర్వాత ఎలాంటి సభా కార్యకలాపాలు జరగకుండా ఈ నెల 27కు వాయిదా పడనున్నాయి. బడ్జెట్‌లోని అంశాలను చదివి చర్చలో పాల్గొనేందుకు వీలుగా మరుసటి రోజున సభా కార్యక్రమాలకు సెలవు ప్రకటించడం ఆనవాయితీ. ఆ ప్రకారమే ఈసారి కూడా శాసనసభ, శాసనమండలి శనివారానికి వాయిదా పడనున్నాయి. ఆ రోజున రెండు సభల్లోనూ బడ్జెట్‌పై సాధారణ చర్చలు జరుగుతాయి. అసెంబ్లీ జూలై 29కి, మండలి జూలై 31కు వాయిదా పడనున్నాయి.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఫిబ్రవరిలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన డిప్యూటీ సీఎం (ఆర్థిక మంత్రి కూడా ఆయనే) భట్టి విక్రమార్క నాలుగు నెలల కాలానికి చట్టసభల ఆమోదం పొందారు. ఆ గడువు ఈ నెల 31తో ముగుస్తున్నది. ఆ లోపుగానే పూర్తిస్థాయి బడ్జెట్‌ను అసెంబ్లీలో సమర్పించి ద్రవ్య వినిమయ బిల్లుకు ఆమోదం పొందడం అనివార్యంగా మారింది. ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో అప్పటికి ఆలోచనలో ఉన్న సంక్షేమ పథకాలను దృష్టిలో పెట్టుకుని వాటికి నిధుల కేటాయింపు చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు పూర్తిస్థాయి బడ్జెట్‌కు రూపకల్పన చేసింది. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ అంచనాలను రూ. 2.75 లక్షల కోట్లతో రూపొందించగా పూర్తిస్థాయి బడ్జెట్ మాత్రం రూ. 2.96 లక్షల కోట్లకు పెరగవచ్చని ఆర్థిక శాఖ వర్గాల సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం ఏ రంగానికి ఎంత ప్రాధాన్యత ఇవ్వనున్నదీ, సంక్షేమ పథకాలపై ఎలాంటి ఫోకస్ పెట్టనున్నదీ ఈ బడ్జెట్ ద్వారా వెల్లడి కానున్నది.



# నేడు కాళేశ్వరానికి బీఆర్ఎస్..

# ప్రతిపక్ష నేత హోదాలో తొలిసారి అసెంబ్లీకి కేసీఆర్

**తెలంగాణ వీణ/హైదరాబాద్,జూలై24:** కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు గురువారం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం తరలివెళ్తుంది. రెండురోజుల పాటు పర్యటించనున్నారు. అసెంబ్లీలో బడ్జెట్ ప్రసంగం ముగిసిన వెంటనే బయలు దేరనున్నారు. రెండు బస్సుల్లో వెళ్లేందుకు అన్ని పార్టీ సిద్ధం చేసింది. తొలుత కాళేశ్వరం ప్రాజెక్టు ను సందర్శిస్తారు. అందులో భాగంగా ఎల్ఎండీ పనులను పరిశీలిస్తారు. అనంతరం రామగుండంలో బృందం బసచేయనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. శుక్రవారం 10 గంటలకు కన్నెపల్లి పంపు హౌజ్ సందర్శిస్తారు. 11 గంటలకు మేడిగడ్డను పరిశీలిస్తారు. గోదావరికి వస్తున్న వరదను ఎత్తిపోసి ప్రాజెక్టులను నింపడంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని ఎండగట్టనున్నట్లు

వివరాలు 2లో

# తెలంగాణ రైల్వే ప్రాజెక్టులకే రూ.5,336 కోట్ల నిధులిచ్చాం: మంత్రి అశ్విని వైష్ణవ్

**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ,జులై24:**
కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి ఎటువంటి నిధుల కేటాయింపు లేదని రాష్ట్ర వ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇందులో భాగంగా తెలంగాణ అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా తీర్మానాన్ని ప్రవేశ పెట్టి చర్చించింది. దీనిపై రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం స్పందించారు. తెలంగాణకు కేంద్రం పెద్ద మొత్తంలో నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. 2023.–24 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్‌లో కేవలం రైల్వే ప్రాజెక్టుల కోసం తెలంగాణ రాష్ట్రానికి రూ.5336 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా రూ.32,946 కోట్లు విలువైన రైల్వే ప్రాజెక్టుల నిర్మాణం జరగుతున్నా యని గుర్తు చేశారు. అలాగే అమృత్ భారత్ స్టేషన్ కింది 40 రైల్వే స్టేషన్లను ఎంపిక చేశామని, 437 అండర్ పాస్ ప్రాజెక్టులు పూర్తి చేశామని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ వివరణ ఇచ్చారు.



# తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు పొడిగింపు




2లో

# గిరిజన బిడ్డకు బాసటగా నిలిచిన ప్రభుత్వం...



**తెలంగాణ వీణ/రాజన్న సిరిసిల్ల,జూలై24:** ఉన్నత చదువులకు ఆటంకంగా మారిన పేదరికంతో ఇక్కట్లు ఎదుర్కొంటున్న గిరిజన బిడ్డకు రాష్ట్ర ప్రభుత్వం బాసటగా నిలిచింది. జేఈఈ అడ్వాన్స్‌లో ర్యాంకు సాధించిన ఆమెకు ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు వచ్చింది. రాజన్న సిరిసిల్ల జిల్ల వీర్నపల్లి మండలం గోనె నాయక్ తండాకు చెందిన బదావత్ మధులత 824 ర్యాంకు సాధించడంతో బీహార్ లోని పాట్నాలో సీటు వచ్చింది. అయితే ఆమె చదువుకు అవసరమైన రూ. 3 లక్షలు వెచ్చించే పరిస్థితో కుటుంబం లేకపోవడంతో మేకల కాపరిగా కుటుంబానికి చేదోడును అందిస్తోంది. సరస్వతి పుత్రిక అయినప్పటికీ ఆమెకు లక్ష్మీ కటాక్షం లేదన్న విషయాన్ని పలు పత్రికలు వెలుగులోకి తీసుకొచ్చాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి కూడా ఈ విషయం చేరడంతో మధులత చదువు యథావిధిగా కొనసాగించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ మేరకు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ నుండి రూ. 1.50 లక్షల ఆర్థిక సాయం అందించేందుకు ఉత్తర్వులు వెలువడ్డాయి. పోస్ట్ మెట్రిక స్కాలర్ షిప్ ఇవ్వాలని నిర్ణయించింది. దీంతో మధులత బిటెక్ ఇంజనీరింగ్ (ఫిజిక్స్) చదివేందుకు మార్గం సుగమం అయింది.


# అసెంబ్లీలో ఆర్టీసీ కార్మికుల అంశం పై హరీశ్ రావు: పొన్నం చర్చ



**తెలంగాణ వీణ/హైదరాబాద్,జూలై24:** తెలంగాణ అసెంబ్లీలో ఆర్టీసీ కార్మికుల అంశంపై మంత్రి పొన్నం ప్రభాకర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు మధ్య స్వల్ప వాగ్వాదం జరిగింది. ఆర్టీసీ కార్మికులను పీఆర్సీ పరిధిలోకి తెస్తామని చెప్పారని, దీనిని అమలు చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఆర్టీసీ విలీనంపై ఎప్పటిలోగా అపాయింటుమెంట్ డేట్ ప్రకటిస్తారో చెప్పాలన్నారు. కార్మికుల యూనియన్ పునరుద్ధరణ ఎప్పుడు చేస్తారో స్పష్టం చేయాలన్నారు. ఆర్టీసీకి నిధులు ఇవ్వడం లేదని ఆరోపించారు.ఆర్టీసీ అంశాన్ని బీఆర్ఎస్ రాజకీయం చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. యూనియన్లను రద్దు చేసి, ఇప్పుడు పునరుద్ధరణ గురించి మాట్లాడటం విడ్డూర మన్నారు. ఆర్టీసీ కార్మికులు 50 రోజులు సమ్మె చేసినా గతంలో పట్టించుకోలేదని ఆరోపించారు. ఆర్టీసీ సొమ్మును కూడా ప్రభుత్వం వాడుకుందన్నారు.కానీ తాము మాత్రం ఆర్టీసీకి రూ.300 కోట్లు ఇస్తున్నామని తెలిపారు. కొత్త బస్సులను కూడా కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. ఆర్టీసీలో 3,035 మంది ఉద్యోగులను నియమిస్తున్నామన్నారు. పని భారం పెరిగినా ఆర్టీసీ కార్మికులు బాగా పని చేస్తున్నారని కితాబునిచ్చారు.

# తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు పొడిగింపు

**తెలంగాణ వీణ/హైదరాబాద్,జూలై24:**అసెంబ్లీ సమావేశాల పొడి గింపుపై కాంగ్రెస్ కీలక నిర్ణయం తీసుకుంది. సమావేశాలను ఆగస్ట్ 2వ తేదీ వరకు పొడిగించింది. తెలంగాణలో అసెంబ్లీ సమావేశాలు జోరుగా కొనసాగుతు న్నాయి. అధికార, ప్రతిపక్షాల విమర్శలు, ఆరోపణలతో సభ హోరెత్తిపోతుంది. అసెంబ్లీ సమావేశాలను పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో ఆగస్ట్ రెండో తేదీ వరకు సమావేశాలు కొనసాగనున్నాయి. సభలో 25వ తేదీన రాష్ట్ర బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు.26 వ తేదీన సెలవు ఉండటంతో 27న బడ్జెట్ పై సాధారణ చర్చతో పాటు డిప్యూటీ సీఎం సమాధానం ఉండనుంది. తర్వాత 28 తేదీ మరో సెలవు ఉండగా.. 29 న 19 పద్దులపై చర్చతో పాటు ఆమోదం కూడా ఆరోజే ఉండనుంది. ఇక 30 న మరో 19 పద్దులపై చర్చించి, ఆమోదం తెలపనున్నారు.అలాగే 31 తేదీన ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ, ఆమోదం జరగనున్నాయి. పొడిగించిన ఆగస్ట్ 1,2 తేదీలలో ప్రభుత్వ అజెండా, బిల్లులపై చర్చ చేపట్టనున్నారు. కాగా ముందుగా అసెంబ్లీ సమావేశాలు జూలై 31 వరకు జరిపించాలని నిర్ణయించినా.. చర్చలకు సమయం సరిపోదనే అంశాన్ని పరిగణలోకి తీసుకొని ప్రభుత్వం సభను ఆగస్ట్ 2 వరకు పొగించింది.




# పురుషులకు గుడ్ న్యూస్ తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్

**తెలంగాణ వీణ/హైదరాబాద్,జూలై24:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించిన సంగతి తెలిసిందే. అధికారంలోకి రావడమే ఆలస్యం ఎన్నికల్లో ప్రకటించిన హామీలపై తొలి సంతకం చేసారు సీఎం రేవంత్. ముందుగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి వారిలో సంతోషం నింపారు. ఇక ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన దగ్గరి నుండి బస్సు లన్ని కిటకిటలాడుతున్నాయి. ఏ బస్సు చూడు మహిళాలతో నిండిపోతున్నాయి. ఇదే సందర్భంగా ఈ పథకం పై పురుషులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో మంత్రి పొన్నం గుడ్ న్యూస్ అందించారు.ఆర్టీసీ బస్సుల్లో ఎంత



రద్దీ ఉన్న పురుషులు కూర్చొని ప్రయాణించే సౌకర్యాన్ని కల్పిస్తామంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే పురుషులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా సాఫీగా ప్రయాణం చేసే సదుపాయాన్ని కల్పించబోతున్నట్లు తెలిపారు. త్వరలో కొత్త బస్సులను కొనుగోలు చేసేందుకు సిద్దమవుతున్నట్లు మంత్రి వెల్లడించారు. అన్ని జిల్లాల నుంచి హైదరాబాద్ చేరుకునే మెరుగైన రవాణా వసతి కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని.. 3035 ఉద్యోగాలను త్వరలో భర్తీ చేయబోతున్నట్లు మంత్రి పేర్కొన్నారు. కొత్త బస్సులు అందుబాటులోకి వస్తే ఉగ్యోగ కల్పన జరుగుతుందని.. పురుషులకు ప్రయాణాల్లో ఇబ్బందులు తొలగిపోతాయని చెప్పుకొచ్చారు.

# బీఆర్ఎస్ నేతలను ప్రజలు శిక్షించిన మారడం లేదు: సీఎం రేవంత్ రెడ్డి

**తెలంగాణ వీణ/హైదరాబాద్,జూలై24:**తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు రెండోరోజు కొనసాగుతున్నాయి. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ప్రజలు శిక్షించినా బీఆర్ఎస్ నేతలు మారడం లేదని అన్నారు. దేవుడు మీకు మంచి బుద్ధి ప్రసాదించు గాక అని మాత్రమే ప్రార్థించగలమన్నారు. తెలంగాణపై కేంద్రం వివక్ష చూపిందని, ఇందుకు కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.పంచాయతీలుగా మారిన తండాలకు రోడ్డు మార్గం లేదన్నారు. అన్ని తండాలకు మండల కేంద్రం నుంచి బీటీ రోడ్లు వేస్తామని తెలిపారు. తండాలకు విద్యుత్ సౌకర్యం కూడా కల్పిస్తామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏడు లక్షల ఇళ్లకు తాగు నీరు ఇవ్వలేదని ఆరోపించారు. తండాలకు 100 శాతం రోడ్లు వేయాలని నిర్ణయించామన్నారు. తండాలు, గూడాల్లో అభివృద్ధి జరిగితేనే అసలైన అభివృద్ధి అన్నారు. ప్రజలు శిక్షించినా బీఆర్ఎస్ నేతలు మారలేదని విమర్శించారు.కాగా, అంత కుముందు నిరుద్యోగుల సమస్యలపై ఉభయ సభల్లో



వాయిదా తీర్మానం కోరుతూ బీఆర్ఎస్ నోటీసు ఇచ్చింది. జాబ్ క్యాలెండర్ ప్రకటనతోపాటు ఇతర న్యాయ పరమైన డిమాండ్ల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రదర్శిస్తున్న వైఖరి, నిరుద్యోగుల ఆందోళనలపై ప్రభుత్వ అణచివేత వైఖరిపై చర్చ చేపట్టాలని కోరుతూ వాయిదా తీర్మానం ఇచ్చింది. స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు కేటీఆర్ ఈ నోటీసు ఇచ్చారు.

# నేడు కాళేశ్వరానికి బీఆర్ఎస్..

(మొదటి పేజీ తరువాయి)

నేతలు తెలిపారు. కన్నెపల్లి పంపు హౌజ్‌లను ప్రారంభించి కొండపోచమ్మ, మల్లన్న సాగర్, రంగనాయక సాగర్, అనంతగిరి, మిడ్ మానేరు రిజర్వాయర్, ఎస్ఆర్ఎస్పీ, ఎల్ఎండీ రిజర్వాయర్లను నింపి రైతుల పొలాలకు తరలించాలని ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచేందుకే ప్రాజెక్టు సందర్శన అని వెల్లడించారు. అనంతరం తిరిగి హైదరాబాద్ రానున్నారు.

## నేడు అసెంబ్లీకి కేసీఆర్ ప్రతిపక్ష నేత హెూదాలో తొలిసారి

అసెంబ్లీ బడ్జెట్ సెషన్ కొనసాగుతుంది. గురువారం అసెంబ్లీలో రాష్ట్ర బడ్జెట్‌ను ప్రభుత్వం ప్రవేశ పెడుతుండటంతో గులాబీ అధినేత కేసీఆర్ హాజరవుతున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. బడ్జెట్ ప్రసంగంలో పాల్గొననున్నారు. పదేళ్లు అధికారంలో ఉండి బడ్జెట్‌ను పెట్టిన కేసీఆర్, ప్రతిపక్ష నేత హెూదాలో మొదటి సారి అసెంబ్లీకి హాజరు అవుతున్నారు. ఈ అంశం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.


# తెలంగాణ అసెంబ్లీ వద్ద ఉద్రిక్త వాతావరణం!



**తెలంగాణ వీణ/హైదరాబాద్,జూలై24:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాడివేడిగా కొనసాగుతున్న వేళ అసెంబ్లీ ప్రాంగణంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పలు డిమాండ్లను లేవనెత్తుతూ పీడీఎస్‌యూ విద్యార్థి సంఘాలు ఆందోళన నిర్వహించారు.అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలోని పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఛలో అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ లను తక్షణమే విడుదల చేయడం సహా పలు డిమాండ్లు చేస్తూ అసెంబ్లీని ముట్టడించేందుకు ప్రయత్నించారు. నినాదాలు చేస్తూ.. అసెంబ్లీ వైపు దూసుకెళ్లేందుకు యత్నించారు.దీంతో అక్కడే ఉన్న పోలీసులు వారిని అడ్డుకునే ప్రయత్నం చేయడంతో విద్యార్థి నాయకులు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. దీంతో కాసేపు అక్కడ ఉద్రిక్త వాతవారణం చోటుచేసుకుంది. పోలీసుల తీరుకు వ్యతిరేఖంగా పీడీఎస్‌యూ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘం నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి అక్కడి నుండి తరలించారు.

# అంతులేని విషాదాన్ని నింపిన జియాగూడ అగ్ని ప్రమాదం

**తెలంగాణ వీణ/హైదరాబాద్,జూలై24:** హైదరాబాద్ జియాగూడలో మంగళవారం అర్ధరాత్రి పెను విషాదం చోటుచేసుకుంది. ఓ భవనంలో జరిగిన అగ్నిప్రమాద ఘటనలో 10ఏళ్ల బాలిక సహ తండ్రి మృతి చెందాడు. తల్లి, మరో చిన్నారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. మరో ఇద్దరు స్వల్పగాయాలతో ఉస్మానియాలో చికిత్స పొందుతున్నారు. నివాస సముదాయంలో సోఫా తయారీ పరిశ్రమ నిర్వహించడమే ప్రమాద తీవ్రతకు కారణమని పోలీసులు వెల్లడించారు. ఘటనపై కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నారు.



# గృహా జ్యోతి పథకానికి దరఖాస్తుల ఆహ్వానం: ఉప ముఖ్యమంత్రి భట్టి



**తెలంగాణ వీణ/హైదరాబాద్,జూలై24:** కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోన్న గృహా జ్యోతి స్కీమ్ కు అర్హత ఉండి కూడా ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని వారికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుడ్ న్యూస్ చెప్పారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఇవాళ మండలిలో ఆయన మాట్లాడుతూ.. గృహా జ్యోతి స్కీమ్‌కు అర్హత కలిగిన వారు గతంలో దరఖాస్తు చేసుకోకపోతే గ్రామీణ ప్రాంతాల్లోని వారు సమీప మండల కార్యాలయాల్లో, పట్టణాల్లో ఉన్నవారు డివిజన్ ఆఫీసుల్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇది నిరంతరంగా జరిగే కార్యక్రమమని అప్లై చేసుకోని వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.200 యూనిట్ల లోపు విద్యుత్ ఏ కుటుంబం వాడుకున్నా వారికి జీరో బిల్లులు ఇవ్వడంలో ఎటువంటి సందేహం లేదని స్పష్టం చేశారు. గృహా జ్యోతి స్కీమ్ లబ్ధిదారులను ప్రభుత్వం ఎంపిక చేయలేదని, గ్రామ సభలు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. అలా వచ్చిన దరఖాస్తులను వడబోసి అర్హత కలిగిన వారందరికీ జీరో విద్యుత్ బిల్లులు అందిస్తున్నామని క్లారిటీ ఇచ్చారు.కాగా, గృహజ్యోతి పథకం ద్వారా ఇప్పటి వరకు 46 లక్షల 19 వేల 236 కుటుంబాలను అర్హులుగా గుర్తించామని భట్టి వెల్లడించారు.. గృహహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు వినియోగించేవారికి జీరో కరెంట్ బిల్లులు ఇవ్వడం జరిగిందన్నారు. **డిస్కమ్‌ల ద్వారా ఇప్పటి వరకూ జారీ చేసిన గృహజ్యోతి జీరో బిల్లుల వివరాలు....**మార్చి 24 నాటికి 33 లక్షల 86 వేల 507.ఏప్రిల్ 4 నాటికి 32 లక్షల 52 వేల 794. మే 24 నాటికి 31 లక్షల 49 వేల 563.? జూన్ 24 నాటికి 39 లక్షల 30 వేల 805.జులై 24 నాటికి 42 లక్షల 13 వేల 761.మొత్తంగా ఈ అయిదు నెలల కాలంలో ఒక కోటీ 79 లక్షల 33 వేల 430కి ఇప్పటికీ జీరో బిల్లులు ఇవ్వడ జరిగిందన్నారు డిప్యూటీ ఉప ముఖ్యమంత్రి భట్టి . 2024-25 ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రకారం గృహజ్యోతి అమలుకోసం రూ.2,418 కోట్లను కేటాయించామని తెలిపారు.గృహజ్యోతి జీరో బిల్లులకు సంబంధించి డిస్కమ్ నెలనెలా ఆ మొత్తాన్ని క్రమం తప్పకుండా ప్రభుత్వం చెల్లిస్తోందని చెప్పారు.. మార్చి 24కు రూ.98.8 కోట్లు, ఏప్రిల్ 24కు 116.16 కోట్లు, మే 24కు రూ.118.16 కోట్లు., జూన్ 24కు రూ.154.65 కోట్లు. జులై 24కు రూ. 153.17కోట్లు. మొత్తంగా రూ.640.94 కోట్లు డిస్కమ్ కు ఇచ్చామన్నారు.

# కేటీఆర్‌కు సీఎం రేవంత్ బర్త్ డే విషెస్...

**తెలంగాణ వీణ/హైదరాబాద్,జూలై24:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు సీఎం రేవంత్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియాలో శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. బీఆర్ఎస్ తో పాటు ఇతర పార్టీల నేతలు, వివిధ రంగాల ప్రముఖులు కూడా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ వస్తున్నారు. "హ్యాపీ బర్త్ డే కేటీఆర్" అనే హ్యాష్ ట్యాగ్ ట్రెండింగ్ లోకి వచ్చింది. ఈ క్రమంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కూడా కేటీఆర్ కి శుభాకాంక్షలు తెలిపారు.వాస్తవానికి సీఎం రేవంత్ రెడ్డి నేరుగా ట్వీట్ వేయ లేదు. తెలంగాణ సీఎంఓ అఫిషియల్ ట్విట్టర్ హ్యాండిల్ నుంచి ఈ ట్వీట్ పడింది. కేటీఆర్ జన్మదినం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి హార్దిక శుభాకాంక్షలు తెలిపారని, నిత్యం ప్రజాసేవలో నిమగ్న మవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు కేటీఆర్ కి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాది ంచాలని రేవంత్ ఆకాంక్షించారనేది ఆ ట్వీట్ సారాంశం.సీఎం రేవంత్ ట్వీట్ కు కేటీఆర్ రీప్లే ఇచ్చారు. సహజంగా పుట్టినరోజు శుభాకాంక్షలు చెబితే ఎవరైనా థ్యాంక్స్ అని చెబుతారు, కానీ కేటీఆర్ మాత్రం రేవంత్ రెడ్డికి థ్యాంక్స్ చెప్పి సరిపెట్టలేదు.. "మెనీ థ్యాంక్స్ రేవంత్ రెడ్డిగారు.." అంటూనే "అప్రిసియేట్ ద గ్రీటింగ్స్" అంటూ ట్విస్ట్ ఇచ్చారు. తనకు శుభాకాంక్షలు చెప్పినందుకు సీఎంని అభినందిస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుతం ఈ ట్వీట్ సోషల్ మీడియా లో చక్కర్లు కొడుతుంది.



తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి 8328209811

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
గురువారం 25 జూలై 2024



## సఫిల్ గూడ చెరువును హెచ్ఎండిఏ జిహెచ్ఎంసి అధికారులు పరిశీలన..



**తెలంగాణ వీణ, మల్కాజ్గిరి:** త్వరలో సపిల్ గూడ లేక్ పార్క్ ను, చెరువును అభివృద్ధి జరుగుతుందని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రావణ్ కుమార్, హెచ్ఎండిఏ, ఈ ఈ రామారావు, జిహెచ్ఎంసి డి ఈ మహేష్ అధికారులు తెలిపారు. బుధవారం సఫిల్గూడ లేక్ పార్క్ హెచ్ఎండిఏ, జిహెచ్ఎంసి అధికారులతో సంయుక్త గా పరిశీలన చేశారు. పార్క్ వెల్కమ్ ఆర్చి, గేట్లు, టైల్స్, లైట్స్, చెట్లు పెంపకం, పిల్లల ఆట వస్తువుల వద్ద, జిమ్ వద్ద సాండ్, పబ్లిక్ టాయిలెట్స్ రిపేర్ పనులను కార్పొరేటర్ శ్రావణ్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. తదితర పనుల పైన ప్రతిపాధనలను సిద్ధం చేసామని అధికారులు తెలిపారు. త్వరలోనే చెరువును అభివృద్ధి చేస్తామని అధికారులు అన్నారు. ఈ కార్యక్రమం లో హెచ్. ఎం డి ఏ డి. ఈ రామారావు, ఏ ఈ కౌశిక్ రెడ్డి, జి. హెచ్. ఎం. సి డి. ఈ మహేష్, ఏ. ఈ దీపక్ ఏ ఈ వనజ, శివ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

---



తెలంగాణవీణ/మల్కాజ్గిరి: బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం బి.ఆర్.ఎస్.ఎల్పి కార్యాలయంలో పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన మల్కాజిగిరి శాసనసభ్యులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి .

## మేడ్చల్ మున్సిపాలిటీ నాల్గవ వార్డ్ లో సిఎం సహాయనిది చెక్కుల పంపిణి


● లబ్ధిదారులకు అందచేసిన మాజీ మంత్రి మల్లారెడ్డి

**తెలంగాణ వీణ,మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా:** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మేడ్చల్ మున్సిపాలిటీ 4వ వార్డుకు చెందిన లబ్ధిదారుల కు చెక్కులు పంపిణి చేశారు,ఈ సందర్బంగా మేడ్చల్ మున్సిపాలిటీ నాల్గవ వార్డ్ కౌన్సిలర్ తుడుం గణేష్ పి సి డబ్ల్యూ న్యూస్ మాట్లాడుతు ఆసుపత్రి లో చికిత్స పొందిన శ్రీమతి కోటగిరి పుష్పలత కి 18500, మరియు టి.లక్ష్మీ కి 45000 వేల చెక్కులను మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని కౌన్సిలర్ తుడుం గణేష్ తెల్పుతు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగ పడుతుందని 4వ వార్డులో ఏ లాంటి సమస్య లు ఉన్న మా దృష్టికి తీసుకువస్తే తప్పకుండ పరిస్కారనికి కృషి చేస్తానన్నారు. పిలువగానే వచ్చిన మన మేడ్చల్ ఎంఎల్ఏ కి మరియు వార్డ్ ప్రజలకు ధన్యవాదములు. తెలిపారు.

## నాగారం మున్సిపాలిటీ 19వ వార్డులో నూతన గ్రంధాలయం

● ప్రారంభించిన రాష్ట్ర గ్రంధాలయ చెర్మన్ రియాజ్

**తెలంగాణ వీణ,మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా:** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నాగారం మున్సిపాలిటీలో 19వ వార్డ్ లో నూతన గ్రంధాలయం ప్రారంభించిన రాష్ట్ర గ్రంధాలయ చైర్మన్ రియాజ్ ,ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ శ్రీ చైర్మన్ చంద్ర రెడ్డి , వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్ ,కమిషనర్ రాజేంద్ర కుమార్ గౌరవ కౌన్సిలర్లు , కో ఆప్షన్ నెంబర్లు నాయకులు పాల్గొగోని కార్యక్రమం విజయవంతం చేశారు.



# విద్యార్థి వ్యతిరేక బడ్జెట్‌ను నిరసిస్తూ తల లేని కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

- కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి మొండి చెయ్యి - యూజీసీకి భారీగా తగ్గిన నిధులు - గత బడ్జెట్లో ఇచ్చిన కేటాయింపుల ప్రస్థావన లేదు - ఉన్నత విద్యను ప్రైవేట్ పరం చేసి, కార్పోరేట్‌కు ఊడిగం చేసేందుకే ఈ బడ్జెట్ - కనీసం ఎన్ఇపి ప్రస్తావించిన బడ్జెట్ కేటాయింపులు లేవు - తల లేని కింద ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం - బడ్జెట్‌లో తెలంగాణ ఊసే ఎత్తకపోవడం కేంద్ర ప్రభుత్వం సిగ్గుమాలిన చర్య - ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ




**తెలంగాణ వీణ/హనుమకొండ జిల్లా, జూలై24:** ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సుబేదారి ఆర్ట్స్ కళాశాల ముందు వరంగల్ హైదరాబాద్ జాతీయ రహదారిపై నిన్న ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు ముఖ్యంగా విద్యారంగానికి విధుల కోతను నిరసిస్తూ తల లేని కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మని దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్ మంద శ్రీకాంత్ మాట్లాడుతూ కేంద్రం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పెట్టిన బడ్జెట్ విద్యారంగానికి తీవ్ర మొండి చెయ్యి చూపించింది. దేశంలో విద్యాభివృద్ధి కోసం కనీసం కేటాయించాల్సిన నిధులను కేటాయించలేదు. గత ఓటాన్ బడ్జెట్లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ కు , ఇప్పుడు ప్రవేశ పెట్టిన బడ్జెట్ కు కేవలం 0.1 మాత్రమే బడ్జెట్ ను పెంచారు. బడ్జెట్ మొత్తంలో పెరిగినట్లు ఉన్న గతం కంటే విద్యారంగానికి బడ్జెట్ తగ్గింది. గత మొత్తం బడ్జెట్ 45,03,638 కోట్ల నుండి 48,21,000 కోట్లకు పెరిగింది. అంటే 7 శాతం బడ్జెట్ పెరిగింది. కానీ విద్యారంగానికి తీవ్రంగా నిధులను తగ్గింపు చేశారు. గత ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్ లో విద్యారంగానికి 1,12,899(2.5 శాతం) కోట్లు బడ్జెట్ కేటయింపులు చేసిన కేంద్రం లో నాడు బడ్జెట్ లో ప్రతిపాదించిన డిజిటల్ గ్రంథాలయం నిధులు, జాతీయ విద్యా మిషన్ నిధులు, ఏకలవ్య పాఠశాలలో టీచర్ పోస్టులు భర్తీ, 157 నర్సింగ్ కళాశాలలు,ఐటీఐ లకు బడ్జెట్ వంటి అంశాలను ప్రస్తావనే లేదు గత నిధులు పూర్తిగా ఖర్చు చేయకుండా పేపర్ పైనే బడ్జెట్ ను చూపిస్తుంది.ఉన్నత విద్యా సంస్థలు కేంద్ర విశ్వవిద్యాలయాలు అభివృద్ధి కోసం నిధులు ఇచ్చే యుజిసి కి భారీగా నిధులు కోతపెట్టారు గత బడ్జెట్లో యు జి సి కి 5360 కోట్లు కేటాయించగా క్రమంగా నిధులు తగ్గిస్తూ వస్తున్నారు. 2023 లో యు జి సి కి 6409 కోట్లు రూపాయలు మాత్రమే యుజిసికి కేటాయించారు. కేంద్ర యూనివర్సిటీలకు గతం కంటే స్థూలంగా నిధులు పెంచారు గత బడ్జెట్లో 14,903.87 కోట్లు కేటాయింపులు చేస్తే ప్రస్తుతం 15,928 కోట్లు కేటాయించారు. సెంట్రల్ యూనివర్సిటీ నూతన భవనాలు ఫెలోషిప్ పెంపు హాస్టల్స్ నిర్మాణం గురించి అభివృద్ధికి నిధుల ప్రస్తావన లేదు. ఐఐటీలను గత బడ్జెట్లో 9661.50 కోట్లు ఈ బడ్జెట్లో 10,324.50 కోట్లు కేటాయింపులు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ గురించి, పరిశోధనలకు ప్రత్యేక నిధులు కేటాయింపులు గురించి, ఈ బడ్జెట్ లో ప్రస్తావన తీసుకొని రాలేదు.ఎన్ఐటీలకు గత సంవత్సరం 4820.60 కేటాయిస్తే ఈ సంవత్సరం 5040 కోట్లు -ఐఐఎస్ ఆర్ గత సంవత్సరం 815.40కోట్లు కేటాయిస్తే ఈ సంవత్సరం 918.27 కోట్లు కేటాయించారు.- ఐఐఎస్ ఆర్ లకు గత సంవత్సరం 1462 కోట్లు కేటాయిస్తే ఈ సంవత్సరం 1540 కోట్లు కేటాయించారు.అంటే పరిశోధనలకు ప్రధాన కేంద్రాలైన ఈ విద్యా సంస్థలలో నిధులను అభివృద్ధికి మౌలిక సదుపాయాల కోసం కాకుండా వాటి నిర్వహణ కోసం మాత్రమే కేటాయిస్తుంది. దేశంలో పాఠశాల విద్యా రంగం తీవ్ర సంక్షోభంలో ఉందని అనేక నివేదికలు చెబుతున్నాయి.ఆసర్ రిపోర్ట్,ఆసోచామ్ రిపోర్టులు దేశంలో ఒక లక్ష టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని,సరైన మౌలిక సదుపాయాలు లేవని, టాయిలెట్స్ ,భవనాలు కనీసం కరెంట్ సౌకర్యం లేకుండా ఉన్నాయని నివేదికలు చెబుతుంటే,బడ్జెట్లో మాత్రం పాఠశాల విద్యకు గత బడ్జెట్లో 68,804.85 కేటాయిస్తే ఈ సంవత్సరం 71,50893 కోట్లు కేటాయించారు. ఉన్నత విద్యకు గత బడ్జెట్లో 44,094.62 కోట్లు కేటాయిస్తే, ఈ బడ్జెట్లో 53,196.28.కోట్లు కేటాయించారు. బిజెపి ప్రభుత్వం ఈ దేశంలో "సమూల మార్పులు తెచ్చే,భవిష్యత్ మార్చే విద్యావిధానం అని తీసుకుని వస్తున్న నూతన విద్యావిధానం – 2020" ఈ బడ్జెట్ తో అమలు చేస్తారా ? అని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ప్రశ్నిస్తుంది. నూతన విద్యావిధానం -2020, దాని ప్రతిపాదనలు ఈ దేశంలో అమలు చేయాలంటే కనీసం 6% నిధులు (4,82,100) కోట్ల నిధులు అవసరం అని చెబితే ప్రభుత్వం ప్రస్తుతం ఒక లక్ష కోట్లు కేటాయించి చేతులు దులుపుకుంది. దేశం విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలంటే జిడిపి లో 6 శాతం కేంద్ర బడ్జెట్ లో 10 శాతం నిధులు కేటాయించాలని అనేక సంవత్సరాలుగా విద్యావేత్తలు , మేధావులు, చెబుతున్న మోదీ ప్రభుత్వం క్రమంగా నిధులు తగ్గిస్తూ వస్తుంది. ఈ బడ్జెట్ నిధులతో భారత దేశం, ఇతర దేశాలతో ఎలా పోటీపడుతుంది. ప్రతి యేటా భారత దేశం నుండి అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా లాంటి దేశాలకు వలసలు పోతున్న కనీసం ఆలోచన లేని మోదీ ప్రభుత్వం దేశ విద్యారంగాన్ని కార్పోరేట్ కోసం మాత్రమే పెడుతుందని ఎస్. ఎఫ్. ఐ ఆరోపిస్తుంది. రానున్న కాలంలో 1000 ఐటి ఐలను అభివృద్ధి చేస్తామని, విద్యారుణాలను పెంచుతూ 10 లక్షల వరకు ఇస్తామని,20 లక్షల మంది నైపుణ్య శిక్షణా అందిస్తామని చెబుతూనే కార్పోరేట్ శక్తుల ఉత్పత్తికి గుమాస్తాల తయారీకి చర్యలు తీసుకుంటుందనే చెప్పిందని విమర్శించారు. బడ్జెట్ ను సవరించి, విద్యా అభివృద్ధికి ప్రభుత్వ రంగంలో ఉన్నత విద్య అభివృద్ధి కోసం చర్యలు తీసుకొని నిధులు కేటాయించాలని ఎస్. ఎఫ్. ఐ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బిరెడ్డి జస్వంత్ సహాయ కార్యదర్శి అనూష జిల్లాకమిటి సభ్యులు అబ్బగొని అరుణ్ కుమార్ నాయకులు సాయి అభిషేక్ సృజన్ రాహుల్ మని తేజ భరత్ విజయ్ వివేక్ నాని మరియు పెద్ద ఎత్తున విద్యార్థి పాల్గొన్నారు.

---

# సకల వివక్షలకు వ్యతిరేకంగా పోరాడటమే నాస్తికత్వం

- సాంస్కృతిక విప్లవమే అన్ని విప్లవాలకు పునాది - ద్రవిడ కళగం నేత కుమరేసన్ - భానాస 3వ రాష్ట్ర మహాసభల్లో చైతన్యపూరిత ప్రసంగం చేసిన వక్తలు - ప్రొఫెసర్ ఖాసీం,డాక్టర్ జిలకర శ్రీనివాస్,గడ్డం లక్షన్, గురిజాల రవీందర్




**తెలంగాణ వీణ/హనుమకొండ, జూలై 24:** శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ నేటికీ కొనసాగుతున్న సకల అసమానతల నిర్మూలన కోసం పోరాటం చేసి ప్రజల మధ్యనున్న అసమానతల తొలగింపు కోసం నిరంతరం అధ్యయనం చేసి పోరాటం చేయడమే నాస్తికత్వమని ద్రవిడ కళగం నేత కుమరేసన్ అన్నారు. బుధవారం హన్మకొండ జిల్లా కేంద్రం వడ్డేపల్లిలోని పల్లా రాజేశ్వర్ రెడ్డి భవన్ లో భా.నా.స జాతీయ కమిటీ సభ్యుడు జె రవి, ఉప్పులేటి నరేష్ ల అధ్యక్షతన జరిగిన భారత నాస్తిక సమాజం తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. భారతదేశంలో సామాజిక విప్లవాలకు, రాజ్యాంగ సవరణలకు కారణమైన పెరియార్ ఉద్యమ భావజాలాన్ని 1970 నుండే ప్రచారం చేసి ప్రజలను చైతన్య చేయడంలో తన జీవితాన్నే త్యాగం చేసిన భారత నాస్తిక సమాజం వ్యవస్థాపకులు డాక్టర్ జయగోపాల్ చాలా గొప్పవారని, ఆయన ఆశయాలను, పెరియార్ ఆశయాలను కొనసాగించి ప్రజల్లోనున్న అసమానతలను తొలగించే పోరాటంలో తెలంగాణలో పోరాటం చేస్తున్న భా.నా.స నాయకులందరికీ ధన్యవాదాలు తెలిపారు. పెరియార్ స్థాపించిన ద్రవిడ కళగం, తెలంగాణలోని భా.నా.స రెండూ ఒకే భావజాలంతో పనిచేసే సంస్థలని, విద్యార్థి దశలోనే మూఢనమ్మకాల నిర్మూలన చేసే లక్ష్యంగా సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేష్ ఏర్పాటు చేసిన దేశంలోనే ఏకైక సంస్థ భా.నా.స అని ఆయన అన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని అసమానతలు భారతదేశంలో ఉన్నాయని, మనిషి పుట్టుకతోనే భారతదేశంలో వివక్ష మొదలవుతుందని, అంటరానితనం, పేదరికంతో ప్రజలు పుడుతున్నారని, కుక్కలు, పందులు తిరిగే బజారులో మనుషులు తిరగరాధనే నిబంధనను పెట్టీ వేల సంవత్సరాలు అణచివేసిన దేశ పాలకులు నేటికీ ఎన్నో అసమానతలను కొనసాగిస్తూ ప్రజలను నిత్యం దోపిడీ చేస్తున్నారని అన్నారు. పీడిత ప్రజలు దోపిడీని ప్రశ్నించకుండా ఉండడానికి ప్రజలను దేవుడు, మూఢవిశ్వాసాల వైపు నెడుతున్నారని ఆయన అన్నారు. నాస్తిక నాయకులు ప్రజలను చైతన్యం చేసి దేశంలోని అజ్ఞానాన్ని, అసమానతలను తొలగించడంలో కీలకపాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వి.సి.కె పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జిలుకర శ్రీనివాస్, పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్, ప్రొఫెసర్ ఖాసీం, రచయిత గురిజాల రవీందర్, భా.న.స జాతీయ కమిటీ సభ్యులు సాయిని నరేందర్, జె రవి మాట్లాడుతూ మూడవ సారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వ దేశంలోని రాజ్యాంగాన్ని మార్చి రామరాజ్యం పేరుతో మనుధర్మ పాలనను తీసుకొచ్చే ప్రమాదముందని, ప్రగతిశీల శక్తులు, నాస్తికులు, హేతువాదులు ఐక్య ఉద్యమాలు చేసి మానవీయ విలువల సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని, మతోన్మాద రాజకీయాలను వ్యతిరేకించి సమసమాజ స్థాపన కోసం, సామాజికన్యాయమ కోసం కృషి చేయాలని అన్నారు. ప్రతి ఇంటా శాస్త్రీయ బావాలను పెంపొందించి శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని, మూఢనమ్మకాల నిర్మూలన చట్టం కోసం అందరూ కలిసి పోరాటం చేయాలని అన్నారు.వి.సి.కె పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు మచ్చ దేవేందర్,భారత్ బచావో జిల్లా అధ్యక్షులు వెంగల్ రెడ్డి, బానాస నాయకులు జ్యోతికుమార్, చార్వాక,శ్యామల,రామంచ భరత్, గుమ్మడిరాజుల సాంబయ్య, పెండ్యాల సుమన్, వేదాంత మౌర్య, సంతోష్, స్వప్న, అశోక్, గుత్తికొండ చక్రాధర్, రాధండి దేవేందర్, సునీత విద్యార్థి నాయ కులు ఆజాద్, శ్రావణ్,న్యాయవాదులు ఎగ్గడి సుందర్ రామ్, పాణి రంజిత్ గౌడ్,వివిధ సంఘాల నాయకులు సోమ రామమూర్తి,దూడల సాంబయ్య, కొంగ వీరాస్వామి, కుమార స్వామి,పటేల్ వనజ, చాపర్తి కుమార్ గాడ్గే,సింగారపు అరుణ, బుంగ జ్యోతి, సద్గుణ, చెన్న నీలిమ,పల్లె ప్రశాంత్,ఐతం నగేష్, దొమ్మాట ప్రవీణ్ కుమార్,నున్న అప్పారావు,బైరాగి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి ఎన్నికల్లో గెలిపించండి



**తెలంగాణా వీణ/హైదారాబాద్:** తెలంగాణా పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా గెలిపించాలని రాష్ట్ర పద్మశాలి సంఘం కన్వీనర్ భూర మల్లేష్ పేర్కొన్నారు.బుధవారం రాత్రి అల్వాల్ లో పద్మశాలి సంఘ సభ్యులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించారు.పద్మశాలి లు ఆర్థికంగా ఎదగాలని అందరి ఆశీస్సులతో పోటీలో పోటీ చేస్తున్నామన్నారు. అల్వాలలో ఏ సమస్య వచ్చినా ముందుండి పని చేయిస్తామని, 83 నుండి కే సి ఆర్ తో కలిసి సంఘాలకు నిధులు ఇప్పించమని,తమను గెలిపిస్తే మరిన్ని నిధులు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.సిద్దిపేట లో అన్ని సంఘాలు కట్టించారు.హైద్రాబాద్ లో ఎందుకు నిర్మించడం లేదని. పద్మశా లీలు కోరగా,తప్పకుండా పద్మశాలి సంఘ భవనం నిర్మించే ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు.అల్వాల్ పద్మశాలి సంఘం అధ్యక్షులు రమేష్ మ్యారేజ్ బ్యూరో అద్యక్షులు వనం సుమన్ సీనియర్ జర్నలిస్టు అంకం మురళి ధర్ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజ్ నిర్మాణ పనులు పరిశీలన: కార్పొరేటర్ ప్రేమ కుమార్



**తెలంగాణ వీణ/మల్కాజిగిరి:** డివిజన్లోని సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ తెలిపారు. బుధవారం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని బి జె ఆర్ నగర్ లో కోటి రూపాయలతో కొనసాగుతున్న బాక్స్ డ్రైనేజ్ నిర్మాణ పనులను కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ అధికారులతో కలిసి పరిశీలించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ జరుగుతున్న పనులు త్వరగా త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు. మధ్యలో ఉన్న ఎలక్ట్రిక్ పోల్స్ ను పక్కకు జరపాలని కేబుల్ వైర్లను పక్కకు తొలగించాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ డి ఈ యాదగిరి, ఏ ఈ శ్రీకాంత్, వర్క్ ఇన్స్పెక్టర్ రజనీకాంత్, సంపత్ రావు మరియు లైన్మెన్లు పాల్గొన్నారు.

## కొన్నే రామక్క కుటుంబ సభ్యులకు తనవంతు సహాయం చేసిన ఎరుకల సుధాహేమేందర్ గౌడ్..

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** 7వార్డులో ఇటీవల కాలంలో స్వర్గస్తులైన కొన్నే రాములమ్మ (కొన్నే రామక్క)సంతాప దినాలుగ సందర్భంగా యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్ పర్సన్ ఎరుకల సుధాహేమేందర్ గౌడ్ 50కేజీల బియ్యం కుటుంబ సభ్యులకు తనవంతు సహాయం చేశారు.. ఇలాంటి కార్యక్రమాలకు మనం చిన్నగా చేసే సహాయం చాలా సంతోషాన్ని ఇస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కీసర బాలరాజ్ గౌడ్,,గౌడసంగం అధ్యక్షులు గందమల్ల ఉపేందర్ గౌడ్,గుండ్లపల్లి లింగం గౌడ్,ఎరుకల హరేందర్ గౌడ్,సుధాగాని వెంకటేష్,గ్రామ పెద్ద మ్యతరి ఆలేటి యాదగిరి, సుర్పంగా ఐలయ్య తదితరులు పాల్గొన్నాను.





# రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి

**- మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి - తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలి - పిడిఎస్యు తొర్రూర్ డివిజన్ కార్యదర్శి గోడిశాల మనోజ్**



**తెలంగాణ వీణ/నర్సింహులపేట,జూలై24:** నర్సింహులపేట మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల,కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పిడిఎస్యు తొర్రూర్ డివిజన్ కార్యదర్శి గోడిశాల మనోజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి బడ్జెట్ సమావేశాలలో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని, తక్షణమే యుద్ధ ప్రాతిపదికన శిధిలావస్థలో ఉన్న పాఠశాలలు, కళాశాలల పునరుద్ధరణకు స్పెషల్ గ్రాంట్ విడుదల చేయాలి,ప్రభుత్వం ఏర్పడి 8నెలలు గడుస్తున్నా విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం సిగ్గుచేటు అన్నారు.అంతేకాకుండా పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్,ఫీజ్ రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని కోరారు.ప్రభుత్వాలు మారినా కూడా అసంబద్ధమైన నిధులతో విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ప్రకటించిన కేజి టు పీజీ ఉచిత నిర్బంధ విద్య అమలుకు కట్టుబడి పని చేయాలన్నారు. ఎప్పటినుంచో ప్రధాన డిమాండ్ గా ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలను మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలి, జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. డివిజన్ ఉపాధ్య క్షుడు ఉడుత వేణు,కోశాధికారి వెలిశాల సిద్ధు నాయకులు వంశీ, రాజు, నవీన్, వెంకటేష్,తరుణ్,విపుల్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దావకానను తరలించడం సబబు కాదు

**- అఖిలపక్షాల ఆధ్వర్యంలో రెండోరోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష - ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి కొండ బాల కరుణాకర్ - సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను**

**తెలంగాణ వీణ/తిరుమలాయపాలెం,జూలై24:** తిరుమలాయపాలెం మండల కేంద్రం లో వంద పడకల ఆసుపత్రిని కూసుమంచి మండల కేంద్రానికి తరలించే విషయంలో అన్ని పార్టీలను అతీతంగా కాంగ్రెస్ పార్టీని కూడా ఏకం చేస్తూ అఖిలపక్షాల ఆధ్వర్యంలో ఈ ఉద్యమాన్ని ప్రారంభించిన సిపిఎం మండల పార్టీ కార్యదర్శి కొమ్ము శ్రీను కి అలాగే రెండోరోజు ఈ రీలే నిరాహారదీక్షలో రాజకీయాలకు అతీతంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నానని టిడిపి ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి కొండ బాల కరుణాకర్ టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు తెలిపారు. ఈ సందర్భంగా కొండబాల కరుణాకర్,మల్లెంపాటి అప్పారావు,కొమ్ము శ్రీను వారు మాట్లాడుతూ... ఇప్పుడున్న ఈ 30 పడగల ప్రభుత్వ




ఆసుపత్రిని 100 పడుకుల ఆసుపత్రి చేయాలని గతంలోనే మేము గత ప్రభుత్వంతో పోరాడే సాధించుకున్న వంద పడకల ఆసుపత్రిని కూసుమంచి మండల కేంద్రానికి మార్చటం రుణ ప్రభుత్వం మానుకోవాలన్నారు.అంతేకాకుండా గతంలోనే మేము జిల్లా హెడ్ కోటర్స్ ని తోపాటు మెడికల్ కాలేజీలు కూడా ఇక్కడికే మార్చాలని మా నాయకుల సలహాల మేరకు తెలపడం జరిగింది.ఎంతో వెనకబడిన ప్రాంతం కనుక రైతు కూలీలు ఇబ్బంది చూడలేక ఎన్నో పోరాటాలు చేసి హాస్పటల్ శాంక్షన్ చేయించుకుంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడి నుండి తరలించడం సరైన నిర్ణయం కాదని మా తిరుమలయపాలెం ప్రాంతం అభివృద్ధి చెందడం కోసం అప్పుడున్న శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డితో మాట్లాడి మెడికల్ కాలేజీ కూడా శాంక్షన్ చేపియమని కోరినప్పటికీ వారు సానుకూలంగా స్పందించి తిరుమలాయపాలెం మండల అభివృద్ధికి తోడ్పడుతామని మాటిస్తే ఇప్పుడున్న స్థానిక మంత్రి ఇక్కడ ఉన్న హాస్పటల్లో పక్క మండలానికి తరలించి తిరుమలాయపాలెం మండలం కి అడ్డుపడుతున్నారని కనుక ఈ నిర్ణయం వెంటనే వెనక్కి తీసుకోకపోతే భవిష్యత్తులో భార్య మూల్యం చెల్లించుకోకుండా టిడిపి శాసనసభ ఉపాధ్యక్షులు కొండబోల కరుణాకర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు,సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను,టిడిపి నాయకులు పాలడుగు కృష్ణ ప్రసాద్,దొడ్డ కృష్ణారావు,బుల్లికొండ హనుమంతరావు,నామ ప్రసాద్,మహిళా సంఘం ఐద్వా నాయకురాలు దొండేటి సుగుణమ్మ,నూక తొట్టి సౌభాగ్య,వల్లభనేని కుసుమ,నీరుడు లలిత,ఉప్పల పుష్పావతి,డివైఎఫ్ఐ మండల కార్యదర్శి దాసరి మహేందర్,పప్పుల ప్రసాద్,పిట్టల పాపారావు,దొండేటి నిర్మల్ రావు,కొమ్ము నాగేశ్వరరావు,కొమ్ము శంకర్,దొడ్డ లింగస్వామి,బొడ్డుపల్లి రాము,మద్దినేని శ్రీనివాసరావు, సోమపొంగు రాము తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ పత్రాలను తగలబెట్టిన సిపిఐ నాయకులు

**- కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్టానికి తీవ్ర అన్యాయం**

**తెలంగాణ వీణ/తొర్రూర్ రూరల్,జూలై24:** తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని మహాత్మా గాంధీ సెంటర్ లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేశారని బడ్జెట్ పత్రాలను తగలపెట్టి నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఓమ బిక్షపతి,సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్ లు మాట్లాడుతూ...ఎన్నికల సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రానికి అనేక హామీలు ఇవ్వడం జరిగిందని తెలంగాణ రాష్ట్రంలో ఎనమిది మంది ఎంపీలు ఎనమిది మంది ఎమ్మెల్యేలు వుండి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేయడం జరిగిందన్నారు.కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ సుమారు రెండు గంటల పాటు మాట్లాడినప్పటికీ ఒక్క మాట కూడా తెలంగాణ రాష్ట్రం పేరు ప్రసంగించలేదు అని అన్నారు.విభజన సమయంలో ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చలేదని అన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లా కు తీవ్ర అన్యాయం జరిగిందని రైల్వే కోచ్ ఫ్యాక్టరీ,బయ్యారం ఉక్కు పరిశ్రమకు,ములుగులో గిరిజన యూనివర్సిటీకి నిధులు కేటాయించకపోవడం చాలా సిగ్గుచేటు అని అన్నారు.వ్యవసారంగానికి విద్యారంగానికి పరిశ్రమలకు ఇతర వాటికి అధిక నిధులు కేటాయించకపోవడం చాలా దారుణమని అన్నారు.తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపి పార్టీకి ఎంపీలు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ రంగ సంస్థలన్నీ అంబానికి,ఆదానికి కట్టబెట్టే ప్రయత్నాలు



చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి పెరబోయిన కిరణ్ కుమార్,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గణపురం లక్ష్మణ్,వెంకన్న యాకయ్య, చంద్రయ్య,వీరన్న,మల్లయ్య,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నెక్కొండ ఉన్నత పాఠశాలలో ఎన్సిసి క్యాండిడేట్ ఎంపిక

**తెలంగాణ వీణ/నెక్కొండ , జూలై24:** నెక్కొండ మండల కేంద్రంలోని స్థానిక జెడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తెలంగాణ బెటాలియన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో ఎన్సిసి 24 సంవత్సరానికి సంబంధించిన రాత పరీక్ష శారీరక పరీక్షలు హవల్దార్ రఫిజ్, హవర్ కవర్ల లాదు విజయ్,పాఠశాల ఎన్సిసి ఆఫీసర్ వినయ్ ల ఆధ్వర్యంలో క్యాండిడేట్ల ఎంపికల తొమ్మిదో తరగతి విద్యార్థిని విద్యార్థులను 40 మందిని పరీక్షించగా 8 మంది బాలికలు18 మంది బాలురులను ఎంపిక చేసినట్లు ఎన్సిసి ఆఫీసర్స్ తెలిపారు. భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రంగారావు మాట్లా డుతూ... విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి ఎన్సిసి దోహదపడుతుందని క్రమ శిక్షణ విద్యార్థుల సత్ప్రవర్తనను పెంపొందించడానికి ఇది ఎంతో దోహదంచేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు..



# కేసీఆర్, కేటీఆర్‌లను కలిసిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

**- కేటీఆర్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసిన మాజీ ఎమ్మెల్యే గండ్ర**



**తెలంగాణ వీణ/భూపాలపల్లి ,జూలై24:** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి,భారత రాష్ట్ర సమితి పార్టీ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ని మర్యాద పూర్వకంగా కలిసిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి,వరంగల్ జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్పర్సన్,భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, జిఎంఆర్ఎం ట్రస్ట్ జనరల్ సెక్రెటరీ,రాష్ట్ర యువనాయకులు గండ్ర గౌతమ్ రెడ్డి.అనంతరం తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు,భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,ఏమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు కి జన్మదిన సందర్భంగా వారిని హైదరాబాద్,అసెంబ్లీలో కలిసి పుష్పగుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి.



# తెలంగాణ ప్రజలకి బిజెపి అక్షింతలు పంచి, కేంద్ర బడ్జెట్లో నిధులు కేటాయించక ప్రజల నోట్లో మట్టి కొట్టారు

**- ఓయూ పొలిటికల్ సైన్స్ రీసెర్చ్ స్కాలర్ వలిగొండ నరసింహ..**



**తెలంగాణ వీణ/ఓయూ:** సౌత్ ఇండియా రాష్ట్రాలైన ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక , రాష్ట్రాలకి కేంద్ర నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం వివక్షపూరితంగా కుట్రపూరితంగా పక్షపాత ధోరణితో ఆయా రాష్ట్రాలకు బడ్జెట్ కేటాయించ లేదు అని, పక్కనే ఉన్న తెలుగు రాష్ట్రంలో ఎన్డీయే అలయన్స్ కూటమి ఏపీలో అధికారంలో ఉంటే వారికి అధిక నిధులు కేటాయించి, విభజన చట్టంలో ఇచ్చిన హామీల మేరకు ఇరు రాష్ట్రాలకు సమానంగా బడ్జెట్ కేటాయించకపోగా, మేడారం సమ్మక్క సారక్క జాతరకు జాతీయ హోదా, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, పాలమూరు రంగరెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా, కరీంనగర్ వరంగల్ నగరాలను స్మార్ట్ సిటీలుగా గుర్తింపు వంటి అంశాలతో పాటు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా ఐఐఎం వంటి సంస్థలను తెలంగాణలో ఏర్పాటు చేయాలని పలుమార్లు విజ్ఞప్తి చేసిన మంజూరు చేయకపోవడాన్ని యావత్ తెలంగాణ విద్యార్థుల పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం, దీనికి బాధ్యత వహిస్తూ తెలంగాణ నుండి కేంద్ర మంత్రులుగా ఉండి గుజరాత్ గులాములుగా మారి, మోడీషా ద్వయానికి పదవుల కోసం తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టిన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ వారి ఎంపీలు ఈటల రాజేందర్ ,డీకే అరుణ తదితరులు తెలంగాణ ప్రజలకి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూనే కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తేవడం కోసం, ప్రధాని నరేంద్ర మోడీపై పోరాడాలని, తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో నడుస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని బదానం చేయడం మానేసి నిధులు తెచ్చి తెలంగాణ ప్రజల పట్ల మీ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని బిజెపి నాయకులకు గుర్తు చేశారు ,అక్రమ మద్యం వ్యాపారంలో అరెస్ట్ అయిన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర రావు కుమార్తె కవిత నీ విడిపించడానికి లోపాయికార ఒప్పందంతో పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడించడం కోసం, బిజెపి పార్టీకి మద్దతు పలికి కేంద్ర బిజెపి నరేంద్ర మోడీ పాదాల వద్ద బీ ఆర్ ఎస్ కార్యకర్తల ఆత్మగౌరవాన్ని మోడీ దగ్గర తాకట్టు పెట్టిన కెసిఆర్, ఈరోజు ప్రజా పాలన అందిస్తున్నటువంటి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని విమర్శించే నైతిక హక్కు ,బిఆర్ఎస్ నాయకులకు లేదని ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు వలిగొండ నరసింహ అన్నారు.పార్దు, అభిలాష్, వేముల సురేశ్ ,ప్రవీణ్, విరేష్, శంకర్ ,అనిల్ , కార్తిక్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల గిరిజన బిడ్డ ఐఐటీకి వెళ్లేలా.. పేద విద్యార్థిని బాదావత్ మధులతకు ప్రజా ప్రభుత్వం సాయం

**● ముఖ్యమంత్రి ఆదేశాలతో చెక్కు అందజేసిన గిరిజన శాఖ అధికారులు...**



**తెలంగాణ వీణ/హైదరాబాద్, జులై24:** జేఈఈలో ర్యాంకు ద్వారా పాట్నా ఐఐటీలో సీటు సాధించి, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం గోనేనాయక్ తండాకు చెందిన విద్యార్థిని బాదావత్ మధులతకు ప్రజాప్రభుత్వం అండగా నిలిచింది. ఐఐటీకి వెళ్లలేక.. మేకల కాపరిగా అనే శీర్షికతో వార్తాపత్రికల్లో వచ్చిన కథనంపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆ పేదింటి చదువులతల్లికి తక్షణమే సహాయం అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు గిరిజన శాఖ అధికారులు విద్యార్థిని మధులత వివరాలు తెలుసుకొని మాట్లాడి, వారి కుటుంబాన్ని బుధవారం హైదరాబాద్ కు తీసుకువచ్చారు. సచివాలయంలో గిరిజన శాఖ కార్యదర్శి శరత్ ద్వారా విద్యార్థిని మధులతకు రూ 1,51,831 చెక్కును అందజేశారు. విద్యార్థిని కోరిక మేరకు హైఎండ్ కంప్యూటర్ కొనుగోలు కోసం ఇప్పుడిచ్చిన డెబ్బైవేల రూపాయలకు కు అదనంగా మరో ముప్పైవేల రూపాయలు కూడా ఇస్తామని అధికారులు హామీ ఇచ్చారు. భవిష్యత్తులోనూ అండగా ఉంటామని అధికారులు భరోసా ఇచ్చారు.ఆర్థిక పరిస్థితి కారణంగా ఇక చదువుకోలేనేమో అని ఆందోళన చెందుతోన్న సమయంలో స్వయంగా ముఖ్యమంత్రి మీడియా ద్వారా సమస్యను తెలుసుకొని మానవత్వంతో స్పందించినందుకు సంతోషంగా ఉందని విద్యార్థిని మధులత అన్నారు. విద్యార్థిని సీఎంకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ ట్రైబల్ కో-ఆపరేటివ్ ఫైనాన్షియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ట్రైకార్) ఛైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్, గిరిజన శాఖ అధికారులు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న చెరువు బండ్ మరమ్మత్తు పనులను పూర్తి చేయాలి





**తెలంగాణ వీణ/పర్వతగిరి ,జూలై24:** వర్షాల కారణంగా చింతనెక్కొండలోని దెబ్బతిన్న చెరువు బండ్ మరమ్మత్తు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. బుధవారం పర్వతగిరి మండలం చింత నెక్కొండ లో గల దెబ్బతిన్న చెరువు బండ్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.బండ్ కు సంబంధించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ.. బండ్ కు సంబంధించిన మరమ్మతు పనులను రెండు రోజుల్లోగా పూర్తిచేయాలని సాగునీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు.అదేవిధంగా పర్వతగిరి లోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. హాస్టల్ లో కల్పిస్తున్న సౌకర్యాల గురించి పాఠశాల విద్యార్థినిలతో కలెక్టర్ మాట్లాడి తెలుసుకున్నారు. విద్యార్థినులకు వండిస్తున్న భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు.ప్రతిరోజు హాస్టల్లో అందిస్తున్న భోజనం ఎలా ఉంటుందని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు.హాస్టల్ లో విద్యార్థినిలకు గీజర్ ద్వారా వేడి నీటిని అందించేందుకు ఏర్పాట్లు చేయాలని హాస్టల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. హాస్టల్లో సోలార్ ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పించాలని సూచించారు. సోలార్ విద్యుత్కు సంబంధించి వెంటనే మరమ్మతులు చేయించి నిరంతరం విద్యుత్తు సౌకర్యం ఉండే విధంగా చర్యలు చేపట్టాలని హాస్టల్ అధికారులకు సూచించారు.విద్యార్థినిలకు అందిస్తున్న చికెన్ భోజనం నాణ్యతగా ఉందా లేదా అనేది తెలుసుకునేందుకు భోజన శాంపిల్సు ఫుడ్ సేఫ్టీ అధికారులు పరీక్షించాలని అధికారులను ఆదేశించగా భోజనాన్ని ఫుడ్ సేఫ్టీ అధికారుల పరీక్షల నిమిత్తం వరంగల్ కు తరలించారు.అదేవిధంగా పర్వతగిరి వ్యవసాయ అధికారి కార్యాలయంలో రైతులతో కలెక్టర్ సమావేశమయ్యారు. రుణమాఫీ గురించి స్థానిక రైతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు ఎంతమంది రైతులకు రైతు రుణమాఫీ వర్తించిందని, ఇంకా ఎంతమందికీ ఈ పథకం వర్తినుంచనుందనే వివరాలను వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. స్థానిక ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ ను కూడా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్లో వర్షాల కారణంగా విద్యుత్తు అసౌకర్యం కలుగుతుందని అన్నారు. ఈ హాస్టల్కు ప్రత్యామ్నాయంగా విద్యార్థినులను పర్వతగిరి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని సౌకర్యాలన్నీ కల్పించి వెంటనే విద్యార్థినిలను తరలించాలన్నారు.కలెక్టర్ వెంట ఎంపీడీవో శంకర్, ఎంపీఓ శ్రీనివాస్, అగ్రికల్చర్ ఆఫీసర్ ప్రశాంత్, సాగునీటిపారుదల శాఖ ఏఈ ప్రశాంత్, కాడబోయిన వెంకటస్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల రూరల్ సిఐని కలిసిన ఓయూ జేఏసీ చైర్మెన్ తిరుపతి



**తెలంగాణ వీణ/ఓయూ:** రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల రూరల్ సిఐగా బాధ్యతలు చేపట్టిన సీఐ మొగిలిని బుధవారం ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ చైర్మెన్ కొత్తపల్లి తిరుపతి మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ శాంతి భద్రతలు కాపాడంలో పోలీసులు ఎప్పుడు ముందు వరుసలో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయ కులు భాను, శ్రీనివాస్, రాజు, సంతోష్, రమేష్ పాల్గొన్నారు.

## స్మితా సబర్వాల్‌పై చర్యలు తీసుకోవాలి: ఝాన్సీ..



**తెలంగాణ వీణ/ఓయూ:** సివిల్ సర్వీస్లో దివ్యాంగుల కోటపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐఏఎస్ స్మితా సబర్వాల్పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ డిమాండ్ చేశారు. మానవులు అందరూ సమానమే అని గుర్తు చేశారు. ఆడ, మగ తేడా, శారీరక, మానసిక లోపాలతో పుట్టినంత మాత్రాన వారిలో సామర్థ్యాలు లేవని అనుకోవడం మూర?త్వం అని మండిపడ్డారు.

## కాలనీలో నూతన డ్రైనేజీ, మంచినీటి పైపులైన్ వేయాలని వినతి



**తెలంగాణవీణ, మల్కాజిగిరి:** నేరేడ్మెట్ డివిజన్ పరిధిలోని యాప్రాల్ పరిధిలోని పలు కాలనీల్లో నూతన మంచినీటి పైపులైన్లు ,డ్రైనేజీ లైన్ లు వేయాలని కోరుతూ బుధవారం జలమండలి జిఎం అశోక్ ని కలిసిన వినతిపత్రాన్ని అందజేశారు . వినతి పత్రం అందజేసిన వారిలో పిసిసి డెలిగేట్ ఆర్. చెంద్ర శేఖర్ డివిజన్ అధ్యక్షుడు ఆర్. రాజలింగం , కాంగ్రెస్ సీనియర్ నాయకులు టి.బాలరెడ్డి కె.రాంరెడ్డి . సంతోష్ యాదవ్ లు ఉన్నారు.

## పశువుల కాపరులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి: డా. అశోక్ యాదవ్



**తెలంగాణ వీణ/తార్నాక/లాలాపేట:** భారీ వర్షాల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పశువుల కాపరులు, మేకల, గొర్రెల కాపరులు తగిన జాగ్రత్తలను తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర గొర్రెల, మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా. కొమ్ము అశోక్ యాదవ్ సూచిస్తున్నారు. ఈ మేరకు బుధవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లా డుతూ గత వారం రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భారీగా కరు స్తున్న వర్షాలతో వాగులు, వంకలు నిండుగా ప్రవహి స్తున్నందునా మేత కోసం వెళ్లిన సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. పిడుగులు పడే ప్రమాదం ఉన్నందునా చెట్ల క్రింద ఉండరాదని తెలిపారు. విద్యుత్ స్థంభాలకు దూరంగా ఉండాలన్నారు. సీజనల్ వ్యాధులతో పశువులు, గొర్రెలు, మేక లు ఇబ్బందిపడితే వెంటనే పశువుల వైద్యున్ని సంప్రదించా లన్నారు.అవసరమైనవాటికిబ్లూటంగ్వ్యాక్సిన్ ఇప్పించాలన్నారు.

## 200 సంవత్సరంలో నాటి మర్రిచెట్టు విరిగి ఎడ్ల బండి ధ్వంసం



**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా :** సిద్దిపేట్ జిల్లా బుధవారం తెల్లవారుజామున రాయపోల్ మండలం అనాజీపూర్ గ్రామంలో మర్రి చెట్టు పడిపోవడము జరిగింది, ఈ చెట్టు సుమారు 200 సంవత్సరాల క్రితం దిగా పెద్దలు చెప్తున్నారు, ఈ చెట్టు క్రింద కుమ్మరి కుమార్ తండ్రి యాదయ్య ఎడ్ల బండి ఉన్నది దాని మీద పడి పూర్తిగా దెబ్బ తిన్నది,,నష్టం జరిగింది, ఎడ్ల బండి నష్టం జరిగింది ఎడ్ల బండికీ ప్రభుత్వం ఆదుకొని డబ్బులు ఇవ్వాలని కోరుచున్నాను.

## హెడ్ కానిస్టేబుల్ ఈ. బాలరాజ్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన పోలీసు ఉన్నతాధికారులు



**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా:** ఈ. బాలరాజ్, హెడ్ కానిస్టేబుల్ పోలీస్ స్టేషన్ మర్కుక్ పోలీస్ డిపార్ట్మెంట్ సీసీఏ రూల్స్ అతిక్రమించి క్రమశిక్షణ రహితంగా ప్రవర్తిస్తున్నాడని ఆరోపణలు రాగా విచారణ జరిపిన తదనంతరం ఈరోజు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేసిన పోలీస్ ఉన్నతాధికారులు పోలీస్ డిపార్ట్మెంట్లో క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు. క్రమశిక్షణ రహితంగా విధులు నిర్వహించే అధికారులను సిబ్బందిని ఉపేక్షించేది లేదని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఐపీఎస్ హెచ్చరించారు.

## బిజెపి సీనియర్ నేత మోహన్ యాదవ్ జన్మదిన వేడుకలు






**తెలంగాణ వీణ,మల్కాజిగిరి:** బిజెపి సీనియర్ నేత మోహన్ యాదవ్ జన్మదిన వేడుకలను మౌలాలిలోని హనుమాన్ నగర్ ఆయన నివాసంలో లో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేశారు వివిధ కాలనీ అధ్యక్షులు, ఆటో యూనియన్ అధ్యక్షులు, సెక్రెటరీ వారిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్టీసీలో ట్రేడ్ యూనియన్ పునరుద్ధరణ చేపట్టాలని లేబర్ కమిషనర్‌కు సుద్దాల సురేష్ వినతి

**తెలంగాణవీణ,ఉప్పల్:** తెలంగాణ ఆర్టీసీలో ట్రేడ్ యూనియన్లకు బదులుగా తీసుకువచ్చిన ఎంప్లాయిస్ వెల్ఫేర్ బోర్డు కమిటీని రద్దు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ బహుజన వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సుద్దాల సురేష్ బృందం లేబర్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఆర్టీసీలో రిజిస్టర్ ట్రేడ్ యూనియన్లను అనుమతించాలి కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దాల సురేష్ కోరారు. రాష్ట్ర కోశాధికారి బి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ప్రసాదం పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** తెలంగాణ రాష్ట్ర శాసనసభ లోని మంత్రులకు, సభ్యులకు,ఇతరులకు బుధవారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యాదాద్రి లక్ష్మీ నర్సింహా స్వామి లడ్డు ప్రసాదం పంపిణీ చేశారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టివిక్రమార్క,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సారధ్యంలో రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా ఇతర పార్టీ ప్రజాప్రతినిధులకు,పోలీసులకు,అసెంబ్లీ స్టాఫ్,జర్నలిస్టులకు స్వామి వారి లడ్డు ప్రసాదం పంపిణీ చేసారని అన్నారు.ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వాన,రాష్ట్రం సుభిక్షంగా ముందుకు పోతుందన్నారు. రుణమాఫీ చేయడంతో రైతుల కుటుంబాల్లో పండుగ చేసుకుంటున్నారన్నారు.వరంగల్ డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ ప్రకటించినట్లుగా ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేశారని అన్నారు.31 వేల కోట్ల రుణమాఫీ చేసినందుకు తెలంగాణ రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.దీంతో పాటు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు.15 ఆగస్టు,తేదీ వరకు రెండు




లక్షల రుణమాఫీ చేస్తామన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ఇతర మంత్రులకు రైతుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## తండాలు గ్రామపంచాయితీలుగా ఉన్నతికరణ చేయాలి: ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** తెలంగాణ రాష్ట్రంలో తాండలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి అభివృద్ధి చేయాలని బుధవారం అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కోరారు.గత ప్రభుత్వం లో తెలంగాణ రాష్ట్రం లో 5848 తాండల్లో సుమారు 1271తాండలను మాత్రమే గ్రామపంచాయతీలుగా చేసారని కానీ అభివృద్ధి చేయలేదన్నారు. గతంలో ఏర్పాటు చేసిన తండా గ్రామపంచాయతీలకు పక్క భవనం నిర్మించకపోవడం వల్ల చెట్ల కింద పరిపాలన చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు.గత ప్రభుత్వం లో సర్పంచులకు నిధులు ఇవ్వకపోవడం తో ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితి




ఏర్పడిందన్నారు.అదేవిధంగా ఆలేరు నియోజకవర్గంలో మిగిలిన తాండలను గ్రామపంచాయతీలుగా చేసి తాండలకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని కోరారు.

# బిజెపి కార్యవర్గ సమావేశానికి హాజరైన చల్లా

**తెలంగాణ వీణ,మంథని:** కాటారం మండల బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశానికి హాజరైనా బీజేపీ నాయకులు చల్లా నారాయణ రెడ్డి , పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి , భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిశిధర్ రెడ్డి జేపీ మండల అధ్యక్షులు బండం మల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యవర్గ సమావేశానికి హాజరై బీజేపీ పార్టీ ముఖ్య కార్యకర్తలకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ, ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు తెలియజేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాదించాలి.అదే విధంగా పార్టీ కోసం కష్టపడ్డా ప్రతి ఒక్కరికి బీజేపీ పార్టీ సముచిత స్థానం కల్పిస్తుంది.మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మన పార్టీ దాదాపు 32,000/- పై చిలుకు ఓట్లు సాధించిందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అసలు రంగు బయటపడింది.మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా మన ప్రాంత ఎమ్మెల్యే, మంత్రి అయినటువంటి దుద్ధిల్లా శ్రీధర్ బాబు ఉచిత హామీలన్నింటిని రూప కల్పన చేసి ప్రజలకు ఆరు గ్యారంటీలు అనీ అబద్దపు వాగ్దానాలు చేసి, గెలిపించిన తెలంగాణ ప్రజలకు మొండి చేయి చూపిస్తున్నారు.ప్రజలకు పట్టించుకోకుండా ఢిల్లీ విహార




యాత్రలు తిరుగుతున్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనీసం ఇచ్చిన ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదు.ఒక్క ఫ్రీ బస్సు అనీ పెట్టి మా మహిళా సోదరిమనులను తిప్పలు పెడుతున్నారు.మన మంథని నియోజకవర్గ ప్రజలకు శ్రీధర్ బాబును నమ్మి ఆరు, పర్యాయలు ఓట్లు వేసి గెలిపిస్తే మంథని నియోజకవర్గానికి అయన చేసిన అభివృద్ధి గుండు సున్నా.ఇప్పటికైనా జ్ఞానవంతులు, విజ్ఞానవంతులు అయ్యి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు అనే ఆయుధంతో ఈ మంత్రి శ్రీధర్ బాబుకు కాంగ్రెస్ పార్టీకి బుద్ది చెప్పాలి. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బండం మల్లా రెడ్డి,మాజీ అధ్యక్షులు బొమ్మన భాస్కర్ రెడ్డి,కాటారం ఇంచార్జి సంపత్, బీజేపీ నాయకులు పాగే రంజిత్,చీర్ల తిరుపతి రెడ్డి, గంట అంకయ్య, చీర్ల బాపు రెడ్డి, దుర్గం తిరుపతి,డోలి అర్జయ్య, గోగుల రాజేష్,తోడే వీరా రెడ్డి,బండి రమేష్,అజ్మీరా వేణు, రాజేశం రెడ్డి, లాకు నాయక్ తదితరులు ఉన్నారు.

# హెూంగార్డ్స్‌కు న్యాయం చేయండి

**- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ని కలిసిన నేషనల్ హెూంగార్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు**

**తెలంగాణ వీణ,న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా పనిచేస్తున్న హెూంగార్డ్స్ స్థితిగతులను తెలుసుకొని న్యాయం చేయాలని నేషనల్ హెూంగార్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. హెూం శాఖలో 1963 చట్టాన్ని సవరణ చేయాలని కోరింది. ఈ మేరకు అసోసియేషన్ చైర్మన్ రాథోడ్, జాతీయ ప్రధాన కార్యదర్శి పాకాల రాజశేఖర్, వైస్ ప్రెసిడెంట్ కమల శర్మ బుధవారం ఢిల్లీలోని హెూంశాఖ కార్యాలయంలో హెూంమంత్రి బండి సంజయ్ ని కలిసి హెూంగార్డుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో 30 సంవత్సరాలు పైగా హెూంగార్డులుగా పనిచేస్తున్న ఇప్పటివరకు పర్మెంటు, సరైన జీతం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రిటైర్మెంట్ వయసుకు దగ్గరికి వస్తున్న కానిస్టేబుల్ స్థాయికి ప్రమోషన్ ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. పుడిచెరి రాష్ట్రంలో హెూంగార్డులను కానిస్టేబుల్ గా ప్రమోట్ చేశారని తెలిపారు.



పుడిచేరి రాష్ట్ర మాదిరిగా దేశవ్యాప్తంగా ప్రమోట్ చేయాలని కోరారు. కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కూడా సానుకూలంగా స్పందించారని ప్రధాని మోడీ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేసే విధంగా కృషి చేస్తూ చట్టంలో మార్పులు చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జుట్టు కత్తిరించుకోండి.. నీట్‌గా ఉండండి: శ్రీలంక క్రికెటర్లకు జయసూర్య క్రమశిక్షణ క్లాసులు



**ఇంటర్నెట్ డెస్క్:** టీమ్ఇండియాతో స్వదేశంలో టీ20, వన్డే సిరీస్‌లు ఆడేందుకు శ్రీలంక సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో ఆ జట్టుకు కొత్తగా నియమితులైన తాత్కాలిక కోచ్, మాజీ దిగ్గజం సనత్ జయసూర్య క్రమశిక్షణ చర్యలు చేపట్టాడు. ఆటగాళ్లంతా ప్రాపర్ హెయిర్‌కట్ చేయించుకోవాలని, నీట్‌గా ఉండాలని సూచించాడు. ప్రస్తుత యువ ఆటగాళ్లలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని.. క్రికెట్‌ను జెంటిల్మెన్ గేమ్‌గా కొనసాగించాలంటే ఇది అవసరమని జయసూర్య స్పష్టం చేశాడు. తాను తాత్కాలిక కోచ్ మాత్రమేనని.. తన పదవీ కాలంలో ఆటగాళ్ల నుంచి క్రమశిక్షణను ఆశిస్తున్నట్లు వెల్లడించాడు. క్రికెట్ అభిమానులు ఆటగాళ్లను ప్రేమిస్తారని.. వారిని గమనిస్తుంటారని తెలిపాడు. మరోవైపు టీ20లకు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, రవీంద్ర జడేజా వీడ్కోలు పలికిన నేపథ్యంలో.. ఈ ముగ్గురు అనుభవజ్ఞులైన ఆటగాళ్లు లేని అవకాశాన్ని శ్రీలంక టీమ్ సద్వినియోగం చేసుకోవాలని ఆటగాళ్లకు సూచించాడు. "ఆ ముగ్గురు ప్రపంచంలోనే అత్యుత్తమ ఆటగాళ్లు. వాళ్లు ఎలాంటి క్రికెట్ ఆడారో మనకు తెలుసు. వాళ్లు జట్టులో లేరు. అది టీమ్ఇండియాకు లోటే. దాని నుంచి మన జట్టు వీలైనంత ఎక్కువ ప్రయోజనం పొందాలి' అని ఆటగాళ్లకు సూచించాడు. ఇక యువ క్రికెటర్లలో క్రమశిక్షణ కోసం జయసూర్య చేస్తున్న ప్రయత్నాలకు ఆ దేశ క్రీడల శాఖ మంత్రి ఫెర్నాండో మద్దతుగా నిలిచారు. దేశం తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్న ఆటగాళ్లకు క్రమశిక్షణ, నిరాడంబరత అవసరమన్నారు. శ్రీలంక భారత్‌ల మధ్య ఈ నెల 27నుంచి టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. వచ్చే నెల 2 నుంచి వన్డే సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌తోపాటు సెప్టెంబర్ నెలలో శ్రీలంక చేపట్టబోయే ఇంగ్లాండ్ పర్యటనకు జయసూర్య తాత్కాలిక కోచ్‌గా బాధ్యతలు నిర్వర్తించనున్నాడు.



# పారిస్ ఒలింపిక్స్‌పై కుట్ర.. రష్యన్ అరెస్ట్

పారిస్ ఒలింపిక్స్‌ను అస్థిరపరిచేందుకు కుట్ర పన్నిన 40 ఏళ్ల రష్యా వ్యక్తిని ఫ్రెంచ్ పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టయిన వ్యక్తిని ముందస్తు నిర్బంధంలో ఉంచారు. నేరం రుజువైతే 30 సంవత్సరాల వరకు జైలు శిక్ష పడవచ్చు. రెండు రోజుల్లో ఒలింపిక్స్ క్రీడలు ప్రారంభం కానున్నాయని పారిస్ ప్రాసిక్యూటర్ కార్యాలయం బుధవారం తెలిపింది. అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ సూచన మేరకు ఫ్రెంచ్ పోలీసులు రష్యన్ ఇంటిపై దాడి చేసిన తర్వాత 40 ఏళ్ల వ్యక్తిని మంగళవారం అదుపులోకి తీసుకున్నట్లు ప్రాసిక్యూటర్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఇంటి దగ్గర లభించిన సాక్ష్యాలు ప్రకారం.. ఒలింపిక్స్ క్రీడల సమయంలో గేమ్స్‌ను అస్థిర పరిచేందుకు కుట్రపన్నినట్లుగా గుర్తించారు. ఇదిలా ఉంటే పారిస్ ఒలింపిక్స్ శుక్రవారం సీన్ నది దగ్గర ప్రారంభ వేడుకలతో ప్రారంభం కానున్నాయి. ఇక ఉక్రెయిన్, గాజాలో యుద్ధాల నేపథ్యంలో ఒలింపిక్స్ క్రీడలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఫ్రాన్స్ కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసింది. మరోవైపు రష్యాతో ఫ్రాన్స్‌కు సరైన సంబంధాలు లేవు. ఫ్రెంచ్ పోలీసులు అప్రమత్తం అయ్యారు.

# గౌతమ్ గంభీర్ కు డబ్బే డబ్బు.. లంక టూర్‌కు బీసీసీఐ ఎంతిస్తోందంటే..



రాహుల్ ద్రావిడ్ తర్వాత టీమ్ ఇండియా కోచ్ గా గౌతమ్ గంభీర్ నియమితుడయ్యాడు. ఒకప్పుడు ఇండియన్ క్రికెట్ టీం లో కీలకమైన ఆటగాడిగా గౌతమ్ గంభీర్ కొనసాగాడు. అతడికి అన్ని మెరిట్స్ ఉన్నప్పటికీ ఎందుకనో కెప్టెన్ కాలేకపోయాడు. అందువల్లే కొన్ని కొన్ని సార్లు తన అసంతృప్తిని బయటపెట్టాడు. 2012, 14 లో కోల్ కతా జట్టను రెండుసార్లు ఐపీఎల్ విజేతగా నిలిపాడు. 2024 సీజన్లో మెంటార్ గా మారి కోల్ కతా జట్టను ముచ్చటగా మూడోసారి విజేతగా ఆవిర్భవించేలా చేశాడు. గౌతమ్ గంభీర్ లో ఆ ప్రతిభను చూసి బీసీసీఐ కోచ్ గా అవకాశం కల్పించింది. దీంతో అతడు రాహుల్ ద్రావిడ్ వారసుడిగా టీమిండియాలోకి అడుగు పెట్టాడు. టీమిండియాలోకి గౌతమ్ గంభీర్ ఎంట్రీ ఇచ్చిన తర్వాత.. అనేక ప్రశ్నలు ఉత్పన్నమయ్యాయి. అందులో "కోల్ కతా జట్టు యజమాని షారుఖ్ ఖాన్ భారీగా ఇస్తున్నప్పటికీ గౌతమ్ గంభీర్ ఎందుకు బయటకు వచ్చినట్టు? బీసీసీఐ ఎంత జీతం ఇస్తున్నట్టు?" అనే ప్రశ్నలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. అయితే వీటికి ఇప్పుడు సమాధానం లభించింది. **జాతీయ మీడియా వర్గాల ప్రకారం..** టి20 వరల్డ్ కప్ గెలిచిన తర్వాత, జింబాబ్వే పై %%20 కప్ దక్కించుకున్న తర్వాత.. టీమ్ ఇండియా శ్రీలంకలో పర్యటించనుంది. ఇప్పటికే భారత జట్టు లంక వెళ్లిపోయింది. మూడు టి20 లు, 3 వన్డే మ్యాచ్ లు ఆడనుంది. టి20 టోర్నీకి సూర్యకుమార్ యాదవ్, వన్డే టోర్నీకి రోహిత్ శర్మ నాయకత్వం వహిస్తారు. రోహిత్ ఆధ్వర్యంలో ఇప్పటికే టీమిండియా టి20 వరల్డ్ కప్ గెలిచింది. టి20 వరల్డ్ కప్ గెలిచిన తర్వాత రోహిత్ పొట్టి ఫార్మాట్ కు గుడ్ బై చెప్పేశాడు. అతనితోపాటు విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా కూడా వీడ్కోలు పలికారు. రోహిత్ వీడ్కోలు పలికిన నేపథ్యంలో అతడి స్థానంలో హార్దిక్ పాండ్యాకు కెప్టెన్సీ ఇస్తారని ప్రచారం జరిగింది. కానీ అందరి అంచనాలను తలకిందులు చేస్తూ బీసీసీఐ సెలక్షన్ కమిటీ బాధ్యులు, గౌతమ్ గంభీర్ సూర్య కుమార్ యాదవ్ వైపు మొగ్గు చూపారు. గతంలో సూర్యకుమార్ యాదవ్ కోల్ కతా జట్టుకు ఆడాడు. 2012లో కోల్ కతా జట్టు ద్వారా ఐపీఎల్లోకి ఎంట్రీ ఇచ్చాడు. ఆ సీజన్లో అద్భుతంగా పరుగులు చేసి కోల్ కతా విజేతగా ఆవిర్భవించడంలో తన వంతు పాత్ర పోషించాడు. అప్పుడు కోల్ కతా జట్టుకు కెప్టెన్ గా గౌతమ్ గంభీర్ ఉన్నాడు. అప్పట్నుంచి సూర్య కుమార్ యాదవ్, గౌతమ్ గంభీర్ మధ్య బాండింగ్ ఏర్పడింది.. అందువల్లే సూర్య కుమార్ యాదవ్ ను గౌతమ్ గంభీర్ కెప్టెన్ గా నియమించాడని గుసగుసలు వినిపిస్తున్నాయి. **నెలకు అన్ని కోట్లా?...** గౌతమ్ గంభీర్ కు అన్ని విషయాలలో పూర్తి స్వేచ్ఛ ఇచ్చిన బీసీసీఐ.. వేతనం విషయంలోనూ అదే స్థాయిలో ఉదారత చూపింది. పలు నివేదికల ప్రకారం గౌతమ్ గంభీర్ వార్షిక వేతనం 12 కోట్లు లభిస్తుంది. ఇతర సౌకర్యాలు కూడా బీసీసీఐ కల్పిస్తుంది. విదేశీ పర్యటనలో ఉన్నప్పుడు రోజువారీ భత్యం కింద బిసిసిఐ 21,000 చెల్లిస్తుంది. ప్రస్తుతం టీమిండియా శ్రీలంకలో పర్యటించనుంది. జూలై 27 నుంచి శ్రీలంకతో మూడు టీ 20 లు, మూడు వన్డేలు ఆడుతుంది. దాదాపు 16 రోజుల పాటు టీమ్ ఇండియా ఆటగాళ్లు శ్రీలంకలో ఉంటారు. ఆ 16 రోజులకు గానూ గౌతమ్ గంభీర్ కు 3,36,000 అదనపు భత్యంగా లభిస్తాయి. ఇవి మాత్రమే కాకుండా గౌతమ్ గంభీర్ బిజినెస్ క్లాస్ లో ప్రయాణం చేయడం, ఫైవ్ స్టార్ హోటల్ లో బస చేసే అవకాశం వంటి సౌకర్యాలను కూడా బీసీసీఐ కల్పిస్తోంది. ఇవి మాత్రమే కాదు గంభీర్ కు నచ్చిన వారిని సహాయక సిబ్బంది గా బీసీసీఐ నియమించింది. స్థూలంగా చెప్పాలంటే ప్రస్తుతం టీమిండియాలో గంభీర్ శకం మొదలైంది.

# ముంబై జట్టు వీడనున్న రోహిత్ శర్మ..

ఐపీఎల్ 2025 మెగా వేలానికి ఇంకా టైం ఉన్నా ఈసారి ఆటగాళ్ల మార్పిడి భారీగా జరుగుతుందని తెలుస్తుంది. ముఖ్యంగా స్టార్ ప్లేయర్స్ మీద ఇతర టీం లు కన్నేసి ఉంచాయి. మెగ వేలానికి టైం ఉన్నా కూడా రిటెషన్ ప్రక్రియలో నలుగురు ఐదుగురు ఆటగాళ్లను తీసుకునే ఛాన్స్ ఉండటంతో జట్లన్నీ మారిపోయేలా ఉన్నాయి. ముఖ్యంగా టీం ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ ముంబై ని వీడతాడని ప్రచారం జోరందుకుంది. ఈ వార్తలకు రావడానికి ముఖ్య కారణం ముంబై ఇండియన్స్ కెప్టెన్ గా రోహిత్ ని తీసి హార్థిక్ ని పెట్టడమే. రోహిత్ శర్మని కాదని హార్థిక్ పాండ్యాకు కెప్టెన్సీ ఇవ్వడంతో రోహిత్ అసంతృప్తిగా ఫీల్ అయ్యాడు. రీసెంట్ ఐపిఎల్ సందర్భంగ కేకే ఆర్ అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్ తో ముంబై ఇండియన్స్ గురించి రోహిత్ శర్మ చేసిన కామెంట్స్ కూడా ఆమధ్య సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. అతనితో రోహిత్ ముంబై జట్టుతో తన ప్రయాణం ముగిసిందని అభిషేక్ తో రోహిత్ అన్నాడు. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. బ్రాడ్ కాస్టర్స్ మీద కూడా రోహిత్ శర్మ ఆగ్రహం వ్యక్తం చేశాడు. రోహిత్ తో పాటు సూర్య కుమార్, బూమ్రాలు కూడా ముంబై ఇండియన్స్ ని రిటెషన్ కు ఒప్పుకునే ఛాన్స్ లేదని అంటున్నారు. ఐతే వీరికి ఇతర జట్ల నుంచి కెప్టెన్ ఆఫర్ రావడంతో ముంబై ఇండియన్స్ ని వీడాలని అనుకుంటున్నారట. రోహిత్ శర్మకు ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్, పంజాబ్ కింగ్స్ నుంచి కెప్టెన్సీ ఆఫర్ వచ్చినట్టు టాక్. అయితే ఆర్సీబీ లోకి కూడా రోహిత్ వెళ్లే ఛాన్స్ లేకపోలేదని అంటున్నారు. ఈమధ్యనే టీం ఇండియా కోచ్ గా బాధ్యత నుంచి తొలగిన రాహు ద్రావిడి ఆర్సీబీకి హెడ్ కోచ్ గా భాధ్యత తీసుకుంటాడని తెలుస్తుంది. రాహుల్ ద్రావిడ్ కోచ్ గా ఎంపికైతే రోహిత్ శర్మని కూడా ఆర్సీబీ లోకి తీసుకొచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయని అంటున్నారు. అదే జరిగితే కోహ్లి, రోహిత్ శర్మ ఒకే జట్టులో ఐపిఎల్ ఆడే ఛాన్స్ ఉంది. మరి రిటెన్షన్ టైం లో ఎవరు ఏ జట్టు నుంచి వెళ్తారన్నది చూడాలి.





# నువ్వొక యోధుడివి.. పోరాడు : కపిల్ దేవ్ ఎమోషనల్ పోస్టు

**ఇంటర్నెట్ డెస్క్:** టీమ్ఇండియా మాజీ క్రికెటర్ అంశుమన్ గైక్వాడ్ క్యాన్సర్‌తో పోరాడుతున్నాడు. అతడు త్వరగా కోలుకోవాలని మాజీ దిగ్గజం కపిల్‌దేవ్ ఎమోషనల్ పోస్టు పెట్టాడు. గైక్వాడ్ విషయంలో సహాయం చేయాల్సిందిగా కపిల్ దేవ్ అప్పట్లో బీసీసీఐకి విజ్ఞప్తి చేశాడు. దీంతో బోర్డు అతడి వైద్య ఖర్చుల కోసం రూ. కోటి సాయం చేసింది. గతంలో తాము మైదానంలో కలిసి ఆడిన రోజులను గుర్తు చేసుకుంటూ కపిల్ దేవ్ అతడికి ధైర్యం చెప్పాడు. "అంశూ.. నువ్వు జీవితంలో చాలా కష్ట సమయంలో ఉన్నావని తెలుసు. అయితే.. మనందరం జీవితాల్లో కఠిన పరిస్థితులు ఎదుర్కొన్న వాళ్లమే. నేను నీ కెప్టెన్సీలో ఆడిన రోజులు గుర్తున్నాయి. నేను కెప్టెన్‌గా ఉన్నప్పుడు.. నువ్వు జలంధర్‌లో పాకిస్థాన్‌పై డబుల్ సెంచరీ సాధించావు. కఠిన పరిస్థితులు వస్తుంటాయి.. పోతుంటాయి. కానీ.. నువ్వో పోరాట యోధుడివి. ధైర్యంగా ఉండు. త్వరగా కోలుకోవాలి" అని కపిల్ దేవ్ వీడియో సందేశం పెట్టాడు. క్యాన్సర్‌పై పోరాటాన్ని కొనసాగించాలని.. తాము అంతా వెంట ఉన్నామని భరోసా ఇచ్చాడు. ఒకప్పటి అతడి సహచరులైన కపిల్, గావస్కర్, అమర్‌నాథ్, వెంగ్ సర్కార్, మదన్‌లాల్, కీర్తి ఆజాద్, సందీప్ పాటిల్ నిధులు సమీకరించి గైక్వాడ్ చికిత్సకు తోడ్పాటు అందిస్తున్నారు. అతడి చికిత్సకు సాయమందించాలని వీరు బీసీసీఐని కోరారు. అతడి పరిస్థితి మెరుగుపడకుంటే తన పింఛను డబ్బుల్ని ఇవ్వడానికి కూడా సిద్ధంగా ఉన్నట్లు కపిల్ ప్రకటించాడు. ఈ నేపథ్యంలోనే బీసీసీఐ స్పందించి చికిత్సకు ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించింది. అంశుమన్ గైక్వాడ్ 1974–87 మధ్య భారత జట్టు తరఫున 40 టెస్టులు, 15 వన్డేలు ఆడాడు. అనంతరం టీమ్ఇండియాకు రెండుసార్లు ప్రధాన కోచ్‌గా పనిచేశాడు. 1997–99 మధ్య కాలంలో ఒకసారి కోచ్‌గా వ్యవహరించాడు. తర్వాత ఇతని కోచ్‌గా ఉన్న సమయంలోనే 2000 ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ రన్నరప్‌గా నిలిచింది.

# జర్నలిస్టులను స్ఫూర్తిగా తీసుకోవాలి: జగన్

సమాజ శ్రేయస్సు, సామాజిక బాధ్యత వంటి విషయాల్లో జర్నలిస్టులను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు అన్నారు. స్పోర్ట్స్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న కేఎస్‌జీ జర్నలిస్టు టీ20 ప్రీమియర్ లీగ్ (జేపీఎల్) నాకౌట్ మ్యాచ్‌ల ప్రారంభానికి ఆయనతో పాటు హెచ్‌సీఏ సీనియర్ క్లబ్ సెక్రటరీ పురుషోత్తం ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఎన్‌టీవీ రైజర్స్, వెలుగు జట్ల మధ్య బుధవారం జరిగిన తొలి నాకౌట్ మ్యాచ్‌ను జగన్ మోహన్ రావు టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్ట్‌లపై ప్రశంసల జల్లు కురిపించాడు. పూర్తి ప్రొఫెషనల్ పద్ధతిలో జేపీఎల్‌లో అన్ని హంగులతో నిర్వహించడం, క్రికెటర్లను తలదన్నేలా జర్నలిస్టులు ఆడుతుండడం చూస్తుంటే ముచ్చటేస్తుందని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం జరిగిన తొలి మ్యాచ్‌లో టాస్ నెగ్గి తొలుత బ్యాటింగ్ చేసిన 'ఎన్‌టీవీ రైజర్స్' జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 163/6 స్కోరు చేసింది. ఛేదనలో వెలుగు జట్టు 15 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 64 పరుగులు మాత్రమే చేసి, పరాజయం పాలైంది. ఆల్‌రౌండర్ కిరణ్‌కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది. రెండో మ్యాచ్‌లో నమస్తే నైట్‌రైడర్స్‌పై టీవీ–9 థండర్స్ 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన రైడర్స్ 9.3 ఓవర్లలో 50 పరుగులకు ఆలౌట్ కాగా, ఛేదనలో థండర్స్ 5.2 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి, 51 పరుగులు చేసి నెగ్గింది. ఆల్‌రౌండర్ సత్యకు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది.



# జోరు పెంచిన సమంత.. పక్కా ప్లాన్ తో రెడీ అయిన ముద్దుగుమ్మ



బౌన్స్ బ్యాక్ కావడం అంటే ఏంటో సమంతను చూసి నేర్చుకోవాలని అంటున్నారు సినీ జనాలు. మొన్న మొన్నటిదాకా నాలుగడులు వెనక్కే వేసిన సమంత.. ఇప్పుడు పదడుగులు ముందుకు దూకడానికి సర్వం సిద్ధమంటున్నారు.వచ్చే నెల నుంచి షూటింగ్‌కి వచ్చేస్తున్నా అంటూ అనౌన్స్ చేసిన ఆమె అంతకు మించిన ప్లాన్స్ తో పక్కాగా రెడీ అవుతున్నారు. ల్లో చేస్తే ట్రెండ్‌లో ఉన్నట్టా? సీరీస్‌లు చేస్తే ట్రెండ్‌లో ఉన్నట్టా?బౌన్స్ బ్యాక్ కావడం అంటే ఏంటో సమంతను చూసి నేర్చుకోవాలని అంటున్నారు సినీ జనాలు. మొన్న మొన్నటిదాకా నాలుగడులు వెనక్కే వేసిన సమంత.. ఇప్పుడు పదడుగులు ముందుకు దూకడానికి సర్వం సిద్ధమంటున్నారు. వచ్చే నెల నుంచి షూటింగ్‌కి వచ్చేస్తున్నా అంటూ అనౌన్స్ చేసిన ఆమె అంతకు మించిన ప్లాన్స్ తో పక్కాగా రెడీ అవుతున్నారు.ల్లో చేస్తే ట్రెండ్‌లో ఉన్నట్టా? సీరీస్‌లు చేస్తే ట్రెండ్‌లో ఉన్నట్టా? అంటే ఇప్పుడున్న సినారియోలో చెప్పడం చాలా కష్టం. దేని ఇంపార్టెన్స్ దానిదే. అంత ఇంపార్టెంట్ అయిన ఫీల్డులను ఎందుకు వదిలిపెట్టాలని అనుకున్నారేమో.. రెండిటిలోనూ దూసుకుపోవాలని ఫిక్సయ్యారు సామ్. ఆల్రెడీ ఫ్యామిలీమేన్2 సీరీస్ చేసిన అనుభవంతో సిటాడెల్‌ని కంప్లీట్ చేశారు.అతి త్వరలోనే సిటాడెల్ ప్రమోషన్లు షురూ అవుతాయి. అంతలోనే రాజ్ డీకే బ్యానర్లో మరో సీరీస్‌కి ఓకే చెప్పేశారు ఈ బ్యూటీ. ఈ సారి పీరియాడిక్ ఫాంటసీ కథతో నెవర్ బిఫోర్ కేరక్టరైజేషన్‌తో ప్రేక్షకులను పలకరించాలని ఫిక్సయ్యారు.నార్త్ లో సీరీస్‌లతో జనాలకు అత్యంత చేరువైన హీరో ఆదిత్య రాయ్ కపూర్. ఆయనతో జోడీ కట్టనున్నారు సామ్. శాకుంతలం తర్వాత సమంత.. ఈ సీరీస్‌లో కాస్ట్యూమ్ డ్రామాలో కనిపిస్తారంటూ వైరల్ చేస్తున్నారు అభిమానులు. యశోద మూవీ పోస్ట్ ప్రొడక్షన్ సమయంలో మయోసైటిస్ వల్ల లకు దూరమవుతున్నానని చెప్పారు సామ్.ఆ తర్వాత ఇబ్బందిపడుతూనే శాకుంతలం పూర్తి చేశారు. ఖుషీ సమయంలోనూ ఆమె పూర్తిగా కోలుకోలేదు. ఓ వైపు హెల్త్ ఇష్యూస్‌ని సాల్వ్ చేసుకుంటూనే, ప్రొడక్షన్ హౌస్ స్టార్ట్ చేశారు. సొంత బ్యానర్‌లోనే మా ఇంటి బంగారం మూవీని వచ్చే నెల నుంచి సెట్స్ మీదకు తీసుకెళ్లనున్నారు. సమంత జోరు మామూలుగా లేదు... ఇలాగే కొనసాగితే మళ్లీ టాప్ చెయిర్ ఆమెకి గ్యారంటీ అంటున్నారు ఫ్యాన్స్.







# తెలుగులోకి ఎంట్రీ ఇస్తున్న ప్రేమలు బ్యూటీ..

ప్రేమలు తో తెలుగు ప్రేక్షకులను మెప్పించింది అందాల భామ మమిత బైజు. డైరెక్టర్ గిరీష్ ఏడీ దర్శకత్వం వహించిన ఈ భారీ విజయాన్ని అందుకుంది. కేరళతోపాటు తమిళనాడులోనూ మంచి రెస్పాన్స్ అందుకుంది.దీంతో ఈ చిత్రాన్ని తెలుగులోనూ రిలీజ్ చేసింది చిత్రయూనిట్ తెలుగులోనూ మంచి విజయాన్ని అందుకుంది. ముఖ్యంగా ఈ లో హీరోయిన్ గా చేసిన మమిత కుర్రాళ్లకు బాగా కనెక్ట్ అయ్యింది. ఈ అమ్మడి అందానికి ఫిదా అయ్యారు.మమిత బైజుకు ఒక్కసా రిగా ఫాలోయింగ్ పెరిగిపోయింది. ఒక్క తో సౌత్ కుర్రవాళ్ల క్రష్ గా మారిపోయింది. ఎక్కడ చూసిన మమిత ఫొటోస్, వీడియోస్ నెట్టింట వైరలయ్యాయి. చేసింది ఒక్క నే అయినా అబ్బాయిల కలల రాకుమారిగా మారిపోయింది.ప్రేమలు తర్వాత ఈ అమ్మడు ఏ లో నటిస్తుందా అని ప్రేక్షకులంతా ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. మమిత తెలుగు చేయాలనీ ఫ్యాన్స్ కోరుకుంటు న్నారు. ఆ కోరిక ఇప్పుడు నెరవేరబోతోందని తెలుస్తోంది.టాలీవుడ్లోకి మమిత ఎంట్రీ ఇవ్వనుం దట. మైత్రీ మూవీ మేకర్స్ ఈ అమ్మడిని తెలుగుకు తీసుకురానుందట.. లవ్ టుడే ఫెమ్ ప్రదీప్ రంగనాథన్ తో మైత్రి మేకర్స్ ఓ చేస్తున్నారు. ఈ లో మమిత హీరోయిన్ గా చేస్తుందని టాక్.













Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written